Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 155 | హైదరాబాద్ | మంగళవారం 28 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతోంది. ఇంకా రెండున్నరేళ్ల పాలనా కాలం మిగిలే ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు జమిలీ ఎన్నికల కోసం మరో ఆరు నెలలు తీసుకున్నా.. మూడేళ్ల పాటు రేవంత్‌రెడ్డి సీఎంగా ఉంటారు. ఇది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. అధిష్ఠానం కూడా ఇదే ఫిక్స్ అయింది. తేనెతుట్టేను కదిల్చే ఉద్దేశం అధిష్ఠానం వద్ద లేదు.

# సీఎం సార్.. కాస్త మారండి..!

## ఎదురుగాలి వీస్తోందా?

- రేవంత్‌పై సామాన్యుడి అసంతృప్తి..!
- 'అధికారం'పై పట్టులేదా?
- బలమైన ముద్ర వేయలేకపోతున్నారా?
- జాగ్రత్త పడకుంటే కష్టమేనా?

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



అయితే, ఈ రెండున్నరేళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజల్లో బలమైన ముద్ర వేయలేకపోయారా? ఆయనపై, ఆయన పాలనపై ప్రజల్లో అసంతృప్తి రాజుకుంటుందా? ఈ రెండున్నరేళ్లలో ఆయన అధికార యంత్రాంగంపై పూర్తిస్థాయిలో పట్టు సాధించలేకపోయారా? అంటే ఎక్కడో అవుననే సమాధానాలే వస్తున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి అప్పటి వరకు ప్రజల ఇంటిపార్టీగా చెప్పుకునే బీఆర్‌ఎస్‌ను ఇంటిదారి పట్టించి అధికారంలోకి వచ్చారు. ఇందులో అందరి పాత్ర ఉన్నా.. రేవంత్ పాత్ర కాస్త ఎక్కువనే చెప్పాలి. అధికారం చేపట్టిన నాటి నుంచి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా వరుస విజయాలు సాధిస్తోంది. ఎంపీ ఎన్నికలు.. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి విజయాలు సాధించి బలమైన ముద్రే వేసుకున్నారు. ప్రతిపక్షాలను డిఫెన్స్‌లో పడేయడం, ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ జెండా ఎగురవేయడం వంటి విజయాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. రాజకీయ వ్యూహాల్లో రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే, కేవలం ఎన్నికలే పాలనకు గీటురాయి కావనే విషయం తెలిసిందే. ప్రజల కష్టాలు తీరినప్పుడే పాలకుడికి బలం చేకూరుతుంది. రాజకీయంగా విజయాలు సాధిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. పాలనాపరంగా ప్రజల గుండెల్లో బలమైన ముద్ర వేయలేకపోతున్నారన్న అభిప్రాయం ఇప్పుడు సగటు ఓటర్లో తలెత్తుతోంది.

### పథకాల అమలులో జాప్యం

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం ఆరు గ్యారెంటీలు.. సంక్షేమ పథకాలు.. కానీ, ఆ పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతోంది. అధికార యంత్రాంగంలో సమన్వయ లోపం. మంత్రుల స్థాయిలో పరిష్కారం కావాల్సిన సమస్యలు పరిష్కారం కావడంలేదు. మంత్రులే నిర్లిప్తంగా ఉంటే అధికార యంత్రాంగం చురుకుగా ఎలా ఉంటుంది. ముఖ్యమంత్రి స్వయంగా జిల్లా కలెక్టర్ల సమావేశంలో అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. ఏసీ గదులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని ఆయన ఆదేశించినా, అది ఎంతవరకు ఆచరణలోకి వస్తుందన్నదే అసలు సమస్య. ముఖ్యమంత్రి ఎన్ని ఆదేశాలు ఇచ్చినా, అవి అట్టడుగున ఉన్న లబ్ధిదారుడికి చేరనప్పుడు.. ప్రజలు సహజంగానే ప్రభుత్వాధినేతనే బాధ్యుడిని చేస్తారు. అన్నీ నేనే చేయాలా అనే ప్రశ్న కంటే, అందరితో ఎలా

- మిగతా 2వ పేజీలో




'బీఆర్‌ఎస్‌కు గతం మాత్రమే... భవిష్యత్తు లేదు. అసలు పార్టీ ఉంటుందో, మూసేస్తారో... కొత్తగా వచ్చే పార్టీ గురించి మనకెందుకు? ప్రతి కదలికకు ఒక ఉద్దేశం ఉంటుంది. ఆ ఉద్దేశం నెరవేరిన తర్వాత ఆ కదలిక నిస్తేజం అయిపోతుంది. తెలంగాణ ఏర్పాటు కోసం శ్రీకృష్ణ కమిటీ, రాష్ట్రానికి చెందిన మంత్రుల కమిటీలు కూడా అలాగే నిస్తేజం అయిపోయాయి. ఇప్పుడు బీఆర్‌ఎస్‌ది కూడా అదే పరిస్థితి.

## బీజేపీతో కలవబోనని

# దేవుడిపై ఒట్టేస్తారా?

### విలీనం గురించి కవిత మాట్లాడిన దానికి కేసీఆర్ సమాధానమివ్వాలి

- విలేకరులతో ఇష్టాగోష్టిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- బయటకు వస్తే ఏం జరుగుతోందో కేసీఆర్‌కు తెలుస్తుంది
- కేసీఆర్‌కు కుటుంబ సభ్యులతోనే ప్రమాదం...
- ఆయన చావును కోరుకునే మూర్ఖులు కాంగ్రెస్‌లో లేరు
- ఘోష్ నివేదికలో బీఆర్‌ఎస్‌కు సింపుల్ రిలీఫ్ మాత్రమే..
- కాళేశ్వరంపై విచారణ కోరుతూ సీబీఐ డైరెక్టర్‌ను కలుస్తాం
- 50% లోక్‌సభ సీట్లపై మోదీ, కిషన్‌రెడ్డికి ఏ దేవుడు చెప్పాడు?

హైదరాబాద్: బీజేపీతో భవిష్యత్తులో కలవబోమని తాను నమ్మే దేవుడిపై ఒట్టేసి కేసీఆర్ చెప్పగలరా అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అసలు బయటకే రాకుండా ఫామ్‌హౌస్‌లో ఉన్న వ్యక్తికి రాష్ట్రంలో ఏం జరుగుతుందో ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్ మధ్య చీకటి ఒప్పందం లేకపోతే బీఆర్‌ఎస్‌ను బీజేపీలో విలీనం చేయడం గురించి ఎందుకు చర్చ జరుగుతోందని, ఈ విలీనం గురించి కవిత మాటలకు కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సోమవారం మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా

- మిగతా 2వ పేజీలో

# సర్కార్ మెట్రో.. సాధ్యమేనా?

## ఇప్పటిలా నడిపిస్తారా?.. ఆర్టీసీలా అధోగతేనా?

### రెండోదశ చేపడితే బాగుండేదా?

**మరో మూడు రోజుల్లో నగరానికి మకుటంగా నిలుస్తున్న మెట్రో రైళ్లు తెలంగాణ ప్రభుత్వ అధీనంలోకి రానున్నాయి. మే ఒకటి నుంచి ఫేజ్-1 మెట్రో రైళ్ల నిర్వహణ అంతా ప్రభుత్వం చేతుల్లోకి రానుంది. ఈ మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎల్ అండ్ టీ కంపెనీ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకోవడంతో, ఈ నెలాఖరులోపు 100 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. అయితే, నిధుల లేమితో సతమతమవుతున్న రాష్ట్రానికి ఇది గుదిబండ అయ్యే ప్రమాదం కనిపిస్తోంది.**



(సయ్యద్ ముజీబ్ అక్తర్, ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

మొత్తం 15,000 కోట్ల భారీ డీల్‌తో ఫేజ్-1 మెట్రో స్వాధీన ప్రక్రియ సాగుతోంది. ఇందులో ఎల్ అండ్ టీకి ఉన్న సుమారు రూ. 13,615 కోట్ల రుణ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన భుజాన వేసుకోనుంది. ఇందు కోసం ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి తక్కువ వడ్డీకి దీర్ఘకాలిక రుణాలను తీసుకునేందుకు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. పీపీపీ మోడల్‌లో ప్రైవేట్ సంస్థకు భారంగా మారిన మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడం ద్వారా.. నిర్వహణ ఖర్చులను తగ్గించి, విస్తరణ పనులను వేగవంతం చేయాలనేది రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్. ప్రభుత్వం కేవలం పాత మెట్రోను నడపడానికే పరిమితం కావడం లేదు. ఫేజ్-1 స్వాధీనంతో పాటు, సుమారు 162 కిలోమీటర్ల మేర ఫేజ్-2ఏ, ఫేజ్-2బీ విస్తరణకు అసెంబ్లీలో

- మిగతా 2వ పేజీలో



# బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి వస్తా

- పశ్చిమ బెంగాల్‌లో కమల వికాసం తథ్యం
- తూర్పు భారతదేశ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు అత్యంత కీలకం
- ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలో తాను వెళ్లిన ప్రతిచోటా ప్రజల నాడిని గమనించానని, బీజేపీ విజయం ఖాయమని తేలిపోయినట్లు వెల్లడించారు. మే 4 తర్వాత బీజేపీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి పశ్చిమ బెంగాల్‌కు తిరిగి వస్తానని ప్రకటించారు. సోమవారం ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బారక్‌పూర్‌లో ఎన్నికల ప్రచారంలో మోదీ పాల్గొన్నారు. రెండో విడత ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. సిండికేట్ రాజ్, రాజకీయ హింస, చొరబాట్లు, ఆర్థిక పతనానికి తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వం వహిస్తోందని మండిపడ్డారు. తూర్పు భారతదేశ

- మిగతా 2వ పేజీలో



# వాణిజ్య బంధం బలోపేతం

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై భారత్, న్యూజిలాండ్ సంతకాలు
- 100 శాతం భారత ఎగుమతులపై సున్నా సుంకాలు
- భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు న్యూజిలాండ్ అంగీకారం
- 54.11 శాతం న్యూజిలాండ్ ఉత్పత్తులపై సున్నా సుంకాలు అమలు చేయనున్న భారత్

న్యూఢిల్లీ: భారత్, న్యూజిలాండ్ మధ్య స్నేహసంబంధాల్లో మరో అడుగు ముందుకు పడింది. కీలకమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ)పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం.. భారతదేశంలో ఉత్పత్తి అయ్యే వస్త్రాలు, తోలు పాదరక్షలు, రత్నాలు. ఆభరణాలతో సహా 100 శాతం ఎగుమతులపై

- మిగతా 2వ పేజీలో



# కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీ స్థాయికి పడిపోయి ఎన్నేళ్లయింది!

### సీఎం రేవంత్‌నుద్దేశించి కేటీఆర్ వ్యాఖ్య

హైదరాబాద్: "సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మా పార్టీ కాలపరిమితి ముగిసిందంటున్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ చతికిలపడి ఎన్నేళ్లయింది? పన్నెండు, పదమూడేళ్లుగా ఆ పార్టీ లేవలేకపోతోంది. జాతీయ పార్టీ అని చెప్పుకునే మీరు.. ఒక ప్రాంతీయ పార్టీ స్థాయికి పడిపోయారు. మా పార్టీ ఏం సాధించిందో.. ప్రజా పోరాటాలతో ఢిల్లీ మెడలు వంచి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నామో? మీ జాతీయ నాయకత్వాన్ని అడిగితే చెబుతారు. అసలు అప్పుడు మీరు ఎక్కడున్నారో" అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి భారాస కార్యనిర్వాహక

- మిగతా 2వ పేజీలో



# గులాబీ జెండా సగర్వంగా ఎగిరే రోజు సమీపంలోనే

### భారాస డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్

హైదరాబాద్: గులాబీ జెండా సగర్వంగా ఎగిరే రోజు... నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు ఎంతో దూరంలో లేదని భారాస డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తెలిపారు. భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. "నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం

- మిగతా 2వ పేజీలో

# సర్కార్ మెట్రో.. సాధ్యమేనా?

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానం కూడా ఆమోదించింది. ఎల్ అండ్ టీ వంటి ప్రైవేట్ సంస్థలు కొత్త రూట్లలో పెట్టుబడులు పెట్టేందుకు నిరాకరించడతో, తామే పూర్తి బాధ్యత తీసుకుంటే తప్ప నగరం నలుమూలలకూ మెట్రోను చేర్చలేమని రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు.

### నిర్వాహణ ఎలా?

స్వాధీనం చేసుకోవడం ఎంత సులభమో.. దాన్ని లాభసాటిగా నడపడం అంత కష్టం. మెట్రోకు ప్రస్తుతం వస్తున్న ఆదాయం వడ్డీలు చెల్లించడానికే సరిపోవడం లేదు. ప్రభుత్వ రంగంలోకి వెళ్తే ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతాయి. ఇప్పటికే ఆర్టీసీ నష్టాల్లో ఉండగా, మెట్రో బాధ్యత కూడా తోడైతే ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరుగుతుంది. దీనికి పరిష్కారంగా మెట్రో స్టేషన్ల వద్ద కమర్షియల్ ప్రాపర్టీలను అభివృద్ధి చేయడం, అడ్వర్టైజ్‌మెంట్ ఆదాయాన్ని పెంచుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలపై రేవంత్ దృష్టి సారించారు.

### ధరలు పెరిగేనా?

ఇప్పుడు నగర ప్రజలకు మెట్రో మంచి ప్రయాణ సాధనంగా ఉంది. ట్రాఫిక్ చిక్కులు లేకుండా హాయిగా ప్రయాణిస్తున్నారు. టికెట్ ధరలు ఎక్కువైనా ప్రయాణం సాఫీగా సాగుతుందనే ఉద్దేశంతో నగర ప్రజలు మెట్రో రైళ్లు ఎక్కుతున్నారు. ఇందుకు కారణం మెట్రోలో సౌకర్యాలే. అయితే, ప్రభుత్వ సంస్థల పనితీరు అందరికీ తెలిసిందే. ఇప్పుడు మెట్రో నిర్వహణ చాలా బాగుంది. వసూలవుతున్న డబ్బు వల్ల లాభాలు రావడం లేదనే ఎల్‌అండ్ టీ సంస్థ మెట్రో నిర్వహణ నుంచి తప్పుకుంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్వహణలో ప్రస్తుతమున్నట్లుగా నిర్వహణ సాధ్యమేనా? ధరలు పెంచకపోతే ప్రభుత్వ ఆధ్వర్యంలో మెట్రో నిర్వహణ సాధ్యమేనా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఒకవేళ ప్రస్తుతమున్నట్లుగా నిర్వహణ లేకపోతే ప్రయాణికులు ఇప్పటిలాగే మెట్రోను ఆదరిస్తారా అన్న అనుమానమూ లేకపోలేదు. ఫేజ్-1ను స్వాధీనం చేసుకోవడం కంటే.. ఫేజ్ -2పై ప్రభుత్వం దృష్టి పెడితే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గులాబి జెండా సగర్వంగా ఎగిరే రోజు సమీపంలోనే

(మొదటి పేజీ తరువాయి)

మోగించిన ధిక్కార వేదిక. సమైక్య సంకెళ్లను తెంచి.. స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక. పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక. తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక. ప్రజల విశ్వాసానికి ప్రతీక. భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ.. సంక్షేమం అడుగంటి.. అభివృద్ధి నిలిచిపోయి.. అరాచకం తాండవం చేస్తున్న కాలంలో.. వినిపిస్తున్నది ఒక్కటే ఆవాజ్. 'రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి'. ఉద్యమంలోనైనా, అధికారంలోనైనా, ప్రతిపక్షంలోనైనా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి.. తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పార్టీ మన భారాస. పోరాటాల పునాది మీద పుట్టి.. ప్రజల విశ్వాసంతో ఎదిగి.. ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తి మన భారాస" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సీఎం సార్.. కాస్త మారండి..!

(మొదటి పేజీ తరువాయి)

చేయించాలి అనే నాయకత్వ లక్షణమే ఇప్పుడు రేవంత్‌కు పరీక్షగా మారింది. పాలనలో సగం కాలం ముగిసిన తరుణంలో రేవంత్ రెడ్డికి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన సమయం. సంక్షేమ పథకాలైన రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు వంటివి అలు చేసినప్పటికీ ఇతర పథకాల అమలు కోసం ఆర్థిక సంక్షోభం ప్రభుత్వ వేగాన్ని అడ్డుకుంటున్నాయి. తెలంగాణ రైజింగ్ 2047 వంటి సుదూర లక్ష్యాలు ఉన్నప్పటికీ, సామాన్యుడికి ఈరోజు ఎదురవుతున్న ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి తక్షణ సమస్యలపై ఫోకస్ తగ్గకూడదు. తప్పులు ఎక్కడ జరుగుతున్నాయో గుర్తించి, నిర్లక్ష్యాన్ని విడనాడి పాలనను గాడిలో పెట్టకపోతే.. ప్రస్తుత అసంతృప్తి రేపటి ఎన్నికల్లో పెద్ద గండంగా మారే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాజకీయంగా పటిష్టంగానే ఉన్నా, పాలనాపరమైన వైఫల్యాలు ఆయన ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే ప్రమాదం ఉంది. రాబోయే రెండున్నరేళ్లలో రేవంత్ రెడ్డి తన శైలిని మార్చుకుని, పాలనలో వేగం-సమన్వయం-జవాబుదారీతనం చూపితేనే తుది విజయం లభిస్తుంది.

# బీజేపీ సీఎం ప్రమాణ స్వీకారానికి వస్తా

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్తుకు ఈ ఎన్నికలు అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. పశ్చిమ బెంగాల్ ప్రగతి దేశ అభివృద్ధితో ముడిపడి ఉందన్నారు. తూర్పు ప్రాంతం తన చారిత్రక బలాన్ని, ప్రతిష్టను తిరిగి పొందాలని ఆకాంక్షించారు.

### మా, మాటీ, మానుష్ ను వదిలేశారు

తృణమూల్ కాంగ్రెస్ పాలనలో బెంగాల్ అభివృద్ధి తిరుగుముఖం పట్టింది. బెదిరింపులు, దూషణలు, అబద్ధాలకు ఆ పార్టీ పర్యాయపదంగా మారింది. తృణమూల్ కాంగ్రెస్ పెద్దలు నన్ను, రాజ్యాంగబద్ధ సంస్థలను, చివరికి సాయుధ దళాలను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. ఇష్టానుసారంగా దూషించారు. గత 15 ఏళ్లలో ఏం సాధించారని ప్రశ్నిస్తే ఒక్కరు కూడా సమాధానం చెప్పడం లేదు. అధికారంలోకి వచ్చేందుకు వాడుకున్న నినాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ నేడు వదిలేసింది. మా, మాటీ, మానుష్‌ను పక్కనపెట్టారు. మహిళలు, రైతులు, యువత కోసం చేసిందేమీ లేదు.

### ఇది మోదీ గ్యారంటీ

కోల్‌కతాను లండన్‌లా మారుస్తామని టీఎంసీ హామీ ఇచ్చింది. కానీ, చొరబాటుదార్లకు అడ్డాగా మార్చేసింది. బీజేపీ అధికారంలోకి రాగానే చొరబాటుదార్లను బయటకు పంపిస్తాం. భారతదేశ పౌరులకు రక్షణ కల్పిస్తాం. కుల, మతాలకు అతీతంగా భారతీయులకు రక్షణ ఉంటుంది. పొరుగు దేశాల్లో మత హింసను తట్టుకోలేక శరణార్థులుగా వచ్చినవారికి భారత పౌరసత్వం కల్పిస్తాం. బీజేపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. ఇది మోదీ గ్యారంటీ.

### ఇప్పుడు బెంగాల్ వంతు

గతంలో భారతదేశం సుసంపన్నంగా ఉన్నప్పుడు.. దానికి అంగ, బంగా, కళింగ(నేటి బిహార్, బెంగాల్ ఒడిశా) అనే మూడు బలమైన మూలస్తంభాలు ఉండేవి. ఈ మూలస్తంభాలు బలహీనపడినప్పుడు దేశానికి పెద్ద దెబ్బ తగిలింది. తూర్పు ప్రాంతాల అభివృద్ధి లేకుండా దేశ అభివృద్ధి అసంపూర్ణం. బిహార్, ఒడిశాలో కమలం వికసించింది. ఇప్పుడు బెంగాల్ వంతు వచ్చింది. ఇక్కడి పరిస్థితి చూస్తూ ఉంటే కమల వికాసానికి అడ్డే లేదని స్పష్టమవుతోంది. పశ్చిమ బెంగాల్‌కు సేవ చేయడం, భద్రత కల్పించడం, కాపాడడం నా కర్తవ్యం, బాధ్యత"అని మోదీ స్పష్టంచేశారు.

### తీర్థయాత్రలాగ గడిచింది

### ఆడియో సందేశం, బహిరంగ లేఖ విడుదల చేసిన మోదీ

పశ్చిమ బెంగాల్‌లో ర్యాలీల్లో ప్రసంగించినప్పుడు, రోడ్ షోల్లో పాల్గొన్నప్పుడు తాను ఒక తీర్థయాత్రలో ఉన్నట్లుగా భావించానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారమంతటా కాళీమాత భక్తుల నుండి లభించిన దైవిక శక్తి, ప్రజల ఆశీర్వాదాలు తనకు ఎంతో బలాన్నిచ్చాయని వెల్లడించారు. ఈ మేరకు ప్రధాని మోదీ సోమవారం ఒక ఆడియో సందేశం, బహిరంగ లేఖను విడుదల చేశారు. బెంగాల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందని పునరుద్ఘాటించారు. బీజేపీ సీఎం ప్రమాణ స్వీకార వేడుకను ప్రజలతో కలిసి జరుపుకుంటానని వివరించారు. తీవ్రమైన ఎండలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నప్పటికీ తనకు ఏమాత్రం అలసట అనిపించలేదని పేర్కొన్నారు.

# దేవుడిపై ఒట్టేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... 'బీఆర్ఎస్‌కు గతం మాత్రమే... భవిష్యత్తు లేదు. అసలు పార్టీ ఉంటుందో, మూసేస్తారో... కొత్తగా వచ్చే పార్టీ గురించి మనకెందుకు? ప్రతి కదలికకు ఒక ఉద్దేశం ఉంటుంది. ఆ ఉద్దేశం నెరవేరిన తర్వాత ఆ కదలిక నిస్తేజం అయిపోతుంది. తెలంగాణ ఏర్పాటు కోసం శ్రీకృష్ణ కమిటీ, రాష్ట్రానికి చెందిన మంత్రుల కమిటీలు కూడా అలాగే నిస్తేజం అయిపోయాయి. ఇప్పుడు బీఆర్ఎస్‌ది కూడా అదే పరిస్థితి. బీఆర్ఎస్ చచ్చిన శవంతో సమానం. శవానికి ఎంత అలంకరణ చేసినా లేచి వచ్చేది ఉండదు. 2001--14 వరకు ఆ పార్టీని ఉద్యమం, ఆ తర్వాత పదేళ్లు అధికారం బతికించాయి. ప్రజలు భరించలేనంత స్థాయికి వారి చెలాయింపు చేరుకున్నప్పుడు ఆ కుటుంబం, పార్టీ వద్దని ప్రజలు నిర్ణయించుకున్న తర్వాత 2023లో అధికారం నుంచి దించారు. కేసీఆర్ కుటుంబానికి ప్రజలతో సంబంధాలు తెగిపోయాయి. పంపకాల్లో తేడాలతోనే కుటుంబ కుంపటి వచ్చింది. వాళ్లంతా ఒకటే. ఆ తానులోని ముక్కలే.

### వాళ్ల దగ్గరున్న అధికారాన్ని గుంజుకున్నా...

కేసీఆర్ కిందపడి దెబ్బతగిలితే గ్రీన్‌చానెల్ ఏర్పాటు చేసి ఆసుపత్రికి పంపించా. నేనే వెళ్లి పరామర్శించా. ఆయన అసెంబ్లీకి వస్తే వెళ్లి యోగక్షేమాలు కనుక్కున్నా. హిందూ సమాజంలో కుటుంబ పెద్ద చనిపోతే వారసులకు అధికార వారసత్వం వస్తుంది. కేసీఆర్ కుటుంబానికే ఆయన చావు అవసరం ఉంటుంది. కేసీఆర్ పోతే ఆయన ఆస్తి, పార్టీ, పార్టీ పేరిట ఉన్న ఆస్తులు, ఫామ్‌హౌజ్‌లు నాకు రావు. వాళ్ల దగ్గర ఉన్న అధికారాన్ని గుంజుకున్నా. ఇంకా ఆయన చావుతో నాకేం సంబంధం? కొడుక్కో, అల్లుడికో, కూతురికో ఉండొచ్చు. ఆయన బతికుంటే అధికారం రాదని, ఏదైనా చేద్దామని వారు అనుకుంటారేమో? ఆయన నాకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే. శత్రువు కాదు. ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు ఈజీ. ఆయన విశ్రాంతి తీసుకుంటున్న ఓ ప్రజాప్రతినిధి. విశ్రాంతి తీసుకునే వారి చావును కోరుకునే మూర్ఖులు కాంగ్రెస్‌లో లేరు. కేసీఆర్‌కు మందులిచ్చే ఆయన సంతకం పెట్టించుకుంటే మిగిలిన ముగ్గురి ఆశలు గల్లంతే అవుతాయి. అందుకే వారిలో ఎవరితో ఎక్కువ ప్రమాదమన్నది కేసీఆరే విశ్లేషించుకోవాలి.

### కోర్టు ఏం చెప్పింది..?

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై కేసీఆర్, హరీశ్‌రావులు కమిషన్ ఏర్పాటు చట్టబద్ధం కాదని ప్రకటించాలని కోర్టును అడిగారు. కానీ కోర్టు చట్టబద్ధమేనని చెప్పింది. నోటీసులివ్వకుండా అభియోగాల నిర్ధారణ సరైంది కాదని, సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ విషయంలో మాత్రం సాంకేతికంగా వారికి సింపుల్ రిలీఫ్ వచ్చింది. ఈ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టును అడిగారు. మా అడ్వొకేట్ జనరల్ స్వయంగా ఇదే విషయాన్ని కోర్టుకు చెప్పారు. ఇందులో వారికి లభించిన ఊరట ఏంటో అర్థం కాలేదు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పీసీ ఘోష్ కమిషన్ నివేదికల ఆధారంగా బాధ్యులెవరో విచారించాలని మేం సీబీఐని అడిగాం. వెంటనే విచారణ కోరుతూ నేను, మంత్రి ఉత్తమ్ సీబీఐ డైరెక్టర్‌ను కలుస్తాం. కేంద్రంపై ఒత్తిడి తెస్తాం. సీబీఐ విచారణ వద్దని బీజేపీని ప్రసన్నం చేసుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీ వెళ్లారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన అధికారిక కార్యక్రమం. దీంతో సంబంధమున్న అధికారులంతా వస్తారు. కేంద్ర మంత్రులు పాల్గొనే అధికారిక కార్యక్రమాలకు రాష్ట్ర అధికారులు కూడా వెళ్తారు. అలా వెళ్లారని మేం కూడా సస్పెండ్ చేయాలా? ఫార్ములా--ఈ రేస్ కేసులో ఏసీబీ చార్జిషీట్ దాఖలు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసు తొందరలోనే ఓ కొలిక్కి వస్తుంది.

### ఎలిమినేషన్ జరుగుతోంది

రాష్ట్రంలో మాకు రాజకీయ ప్రత్యర్థి ఎవరన్నది ఇప్పుడే చెప్పలేం. ఎలిమినేషన్ ప్రాసెస్ జరుగుతోంది. వాళ్లలో కొట్టుకుని ఎవరు బయటకు వస్తారో రమ్మనండి. అప్పుడే మేం వారిని ఢీ కొంటాం. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి, ఇంకో కూటమి మధ్యనే పోటీ ఉంటుంది. మా కూటమిలో సీపీఐ, సీపీఎం, కోదండరాం పార్టీలుంటాయి. వాళ్ల కూటమిలో ఎవరుంటారో తెలియదు. మాది కార్మిక, కర్షక కూటమి. వాళ్లది ధృతరాష్ట్ర కూటమి.

### ఆ నాలుగు వేటికవే..!

దేశంలో ఇప్పుడు నాలుగు అంశాలు చర్చలో ఉన్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల డీలిమిటేషన్, లోక్‌సభ సీట్ల పెంపు, జమిలి ఎన్నికలపైనే అందరి దృష్టి ఉంది. మహిళా రిజర్వేషన్లు ఇప్పుడున్నది ఉన్నట్టు అమలు చేస్తే ఆరు నెలల్లో అమల్లోకి వస్తాయి. 2027 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు వర్తింపచేయొచ్చు. జనాభాను క్రమబద?ధకరిస్తూ ఆయా రాష్ట్రాల్లో ఇప్పుడున్న పార్లమెంటు స్థానాల పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ కూడా ఏడాదిన్నరలో చేయొచ్చు. ఇక, లోక్‌సభ స్థానాల పెంపుపై కూడా ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ పెంపునకు ఎంచుకున్న విధానానికే మేం వ్యతిరేకం. విధివిధానాలు ఖరారు చేసి రాష్ట్రాల మధ్య అంతరం రాకుండా అన్ని రాజకీయ పక్షాలతో చర్చించాలి. శిఖండి రాజకీయాలు చేయొద్దు. లోక్‌సభలో 2/3 వంతు మెజార్టీ లేదని, రాదని తెలిసి కూడా బిల్లులు పెట్టి మా నెత్తిమీద టెంకాయలు కొడదామనుకున్నారు. బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఐదు రాష్ట్రాల ఎన్నికలు దీనికి రిఫరెండం అని చెప్పమనండి. అసలు 50 శాతం సీట్లు పెంచాలని కిషన్‌రెడ్డి, మోదీలకు ఏ దేవుడు చెప్పాడు. జమిలి ఎన్నికల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

### రాజ్యసభలో మాట్లాడొచ్చు కదా?

బీజేపీ ఎంపీ తేజస్వీ వ్యాఖ్యలపై మా పార్టీ ఎంపీలు మాట్లాడింది బీఆర్ఎస్ వారికి కనిపించలేదా? వినిపించలేదా? మా ఎంపీలు చామల కిరణ్, కావ్య, మల్లురవి మాట్లాడారు. లోక్‌సభలో కుస్తీలు పట్టలేరు కదా? తేజస్వీ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎంపీలు రాజ్యసభలో మాట్లాడారు. మీ మధ్య చీకటి ఒప్పందం లేకుంటే విలీనం గురించి చర్చలు ఎందుకు చేస్తున్నారు? విలీనం గురించి కవిత చెప్పిన విషయాలపై ఎప్పుడైనా మాట్లాడారా? కేసీఆర్ మాటలు, చేతల గురించి కవిత లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పండి. మన మనిషి కాదు, మర మని, ఆయన చుట్టూ పందికొక్కులు, దోపిడీ దొంగలున్నారన్న దానికి సమాధానం చెప్పండి. కవిత ఇంటిగుట్టు కుండబద్దలు కొట్టింది. తొలుత దానికి సమాధానం చెబితే కేసీఆర్ నిజాయితీ ఏంటో బయటపడుతుంది' అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీ స్థాయికి

# పడిపోయి ఎన్నేళ్లయింది!

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. సోమవారం భారాస కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన విలేకరులకు వివరించారు. "ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు చేయాలని భారాస రాష్ట్ర కార్యవర్గ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో గ్రామగ్రామాన పోరాటం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించాం. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు 30 ఏళ్లుగా ఏదో ఒక అడ్డంకి కలిగిస్తూనే ఉన్నారని, ఈ బిల్లు సాధనకు పార్టీ తరఫున ఉద్యమించాలని నిర్ణయించాం. 'సర్' కార్యక్రమంలో పార్టీ శ్రేణులు క్రియాశీలంగా ఉండాలని, త్వరలో సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టాలని సమావేశంలో తీర్మానించాం. 'సర్' విషయంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేల సమన్వయ బాధ్యతలను తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు అప్పగించాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర రైతాంగం పడుతున్న బాధలపై కేసీఆర్ ఆవేదన చెందారు. నాకు కూడా తేజస్వీ సూర్య ఫోన్ చేశారు. 'బ్రదర్.. నేనేదో అన్నాను. తప్పుగా అర్థం చేసుకున్నారు మీవాళ్లు' అని ఆయన వివరణ ఇచ్చుకున్నారు. 'లేదండి.. మీరు మాట్లాడింది చాలా తప్పు" అని చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. "రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్టేసి.. మాట తప్పిన ముఖ్యమంత్రి మాటలకు విలువుందా? చిట్‌చాట్‌ల పేరిట లీకులివ్వడం కాకుండా.. సీఎం బయటకు వచ్చి మాట్లాడాలి. విధానపరమైన అంశాల మీద ఆయన మాట్లాడితే.. ప్రధాన ప్రతిపక్షంగా స్పందిస్తాం. కానీ.. ఆయనకు వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం తప్ప ఇంకోటి రాదు"అని కేటీఆర్ పేర్కొన్నారు.

# వాణిజ్య బంధం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

న్యూజిలాండ్‌లో సుంకాలు సున్నాకు చేరుకుంటాయి. సుంకాలు లేకుండానే భారత్ తమ ఉత్పత్తులను న్యూజిలాండ్ మార్కెట్‌లో విక్రయించుకోవచ్చు. ఈ ఒప్పందానికి న్యూజిలాండ్ పార్లమెంట్ ఆమోదం తెలపాల్సి ఉంది. ఇది ఈ ఏడాది చివరి నాటికి అమల్లోకి వస్తుందని భావిస్తున్నారు. భారత్‌లో కేంద్ర మంత్రివర్గం ఈ ఎఫ్‌టీఏను ఇప్పటికే ఆమోదించింది. ఒప్పందంపై భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, న్యూజిలాండ్ వాణిజ్య, పెట్టుబడుల శాఖ మంత్రి టాన్ మెక్‌క్లే సోమవారం ఢిల్లీలో సంతకాలు చేశారు. ఎఫ్‌టీఏతో ఇరుదేశాల మధ్య వస్తు సేవల ద్వైపాక్షిక వాణిజ్యం రాబోయే ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇండియా, న్యూజిలాండ్ మధ్య 2010లో చర్చలు ప్రారంభమయ్యాయి. 2015లో నిలిచిపోయాయి. గతేడాది మార్చిలో చర్చలు పునఃప్రారంభం కాగా, డిసెంబర్‌లో ముగిశాయి. తాజాగా సంతకాలు జరిగాయి.

### ఎఫ్‌టీఏతో ప్రయోజనాలు

న్యూజిలాండ్‌కు భారత్ చేసే 100% ఎగుమతులకు ఎలాంటి సుంకం ఉండదు. గతంలో న్యూజిలాండ్ సిరామిక్స్, కార్పెట్లు, ఆటోమొబైల్స్, ఆటో విడిభాగాలతో సహా పలు భారతీయ ఉత్పత్తులపై 10 శాతం వరకు సుంకాలను విధించేది.

ఎఫ్‌టీఏలో భాగంగా రాబోయే 15 ఏళ్లలో భారత్‌లో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు న్యూజిలాండ్ అంగీకరించింది.

భారతీయ వృత్తి నిపుణులకు న్యూజిలాండ్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వారికి మూడేళ్ల కాలపరిమితి ఉండే వీసాలు ఇస్తారు. భారత్ నుంచి సుంకం రహిత వైన్, స్పిరిట్స్ ఎగుమతులు జరుగుతాయి. అదే సమయంలో న్యూజిలాండ్ నుంచి మద్యం రాయితీ సుంకంతో భారత్‌లోకి ప్రవేశిస్తుంది. పదేళ్లలో ఈ సుంకాన్ని మరింత తగ్గిస్తారు.

న్యూజిలాండ్ నుంచి వచ్చేవాటిలో 54.11 శాతం ఉత్పత్తులపై సుంకాలను భారత్ సున్నాకు తగ్గిస్తుంది. ఇందులో గొర్రె మాంసం, ఉన్ని, బొగ్గు, అటవీ, కలప ఉత్పత్తులు ఉన్నాయి. భారత్‌లో వాటి ధరలు తగ్గుతాయి.

న్యూజిలాండ్ యాపిల్, కివీ పండ్లు, తేనె, మిల్క్ అల్బుమిన్‌పై సుంకాల్లో రాయితీలు ఇస్తారు. అలాగే కొన్ని రకాల సముద్ర ఉత్పత్తులపై సుంకాలను రాబోయే ఏడేళ్లలో పూర్తిగా తగ్గిస్తారు.

న్యూజిలాండ్ నుంచి దిగుమతి అయ్యే ఐరన్, స్టీల్, స్క్రాప్ అల్యూమినియం వస్తువులపై సుంకాలను పదేళ్లు లేదా అంతకంటే ముందే పూర్తిగా రద్దుచేస్తారు.

భారతదేశ రైతులు, ఎంఎస్ఎంఈల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాడి, జంతు ఉత్పత్తులు(గొర్రె మాంసం మినహా), కూరగాయలు, చక్కెర, రాగి, అల్యూమినియంపై కేంద్ర ప్రభుత్వంన్యూజిలాండ్‌కు ఎలాంటి రాయితీలు ఇవ్వలేదు.

### సుసంపన్నమైన భవిష్యత్తు: మోదీ

ఇండియా--న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. దీంతో మన రైతులు, యువత, మహిళలు, ఎంఎస్ఎంఈలు, చేతి వృత్తుల నిపుణులు, కళాకారులు, స్టార్టప్ కంపెనీలు, విద్యార్థులు, నవీన ఆవిష్కర్తలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఒక తరంలో ఒక్కసారే: క్రిస్టోఫర్ లక్సన్ ఎఫ్‌టీఏను 'ఒక తరంలో ఒక్కసారి మాత్రమే కుదిరే ఒప్పందం'గా న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ అభివర్ణించారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్న భారతదేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఎగుమతులు చేసే అవకాశం న్యూజిలాండ్‌కు లభిస్తుందని పేర్కొన్నారు.

# రెండున్నర ఏళ్లలో వ్యవస్థల్ని కుప్పకూల్చారు



హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా తయారైందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. పదేళ్ల భారాస పాలనలో సకలం సమకూర్చిపెడితే.. ఎందుకు చేయలేకపోతోందని ప్రశ్నించారు. భారాస పార్టీ రజతోత్సవం సందర్భంగా.. తెలంగాణభవన్‌లో సోమవారం నిర్వహించిన ముగింపు వేడుకలకు కేసీఆర్ హాజరయ్యారు. ఎర్రవల్లి నుంచి ముందుగా బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసానికి.. అక్కడ్నించి తెలంగాణభవన్‌కు వచ్చిన ఆయనకు పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖరరెడ్డి పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి కేసీఆర్ పుష్పాంజలి ఘటించారు. అనంతరం భారాస రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవల పార్టీలో చేరిన జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని పరిచయం చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆయన సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటామని చెప్పారు. సమావేశానికి హాజరైన పార్టీ నేతల నుంచి అభిప్రాయాలు స్వీకరించిన అనంతరం కేసీఆర్ ప్రసంగించారు. "రాష్ట్రంలో తాగునీరు కొరతతో ప్రజలు అల్లాడుతున్నారు. విద్యుత్తు కోతలతో విలవిల్లాడుతున్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు.. ఇలా అన్ని వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. ప్రజలకు ఏమాత్రం పనికిరాని ప్రభుత్వమిది. రెండున్నరేళ్లలోనే పాలనలో వ్యవస్థలన్నింటిని కుప్పకూల్చారు. కాంగ్రెస్ నేతలు అరాచకాలు, అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారు. అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేస్తున్నారు. ప్రజలు ఈ ప్రభుత్వంపై విసుగు చెందారు. తప్పకుండా వచ్చే ఎన్నికల్లో భారాసను గెలిపిస్తారు. పార్టీ కార్యకర్తలను సైనికుల్లా తీర్చిదిద్దాలి. ప్రతి విద్యాసంస్థలో విద్యార్థి విభాగం కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ అనుబంధ సంఘాలను పటిష్ఠం చేయాలి. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ సైన్యాన్ని తయారు చేసుకోవాలి. రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం పునఃప్రారంభించాలి. నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో త్వరలో ఎర్రవల్లిలో సమావేశమవుతా. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై నడుం బిగిద్దాం" అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

### వెంట సైన్యం కాదు.. ప్రజాబలం ముఖ్యం

"ఇందిరాగాంధీ ఇచ్చిన 'గరీబీ హఠావో' నినాదానికి నేను ఆకర్షితుడినయ్యా. ఎమర్జెన్సీ విధింపుతో అది పోయింది. జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక.. దిల్లీలో ఆమెకు ఇల్లు కూడా లేకుండా చేశారు. ఇక్కడి పర్యటనకు వచ్చినపుడు గెస్ట్‌హౌస్ కూడా ఇవ్వలేదు. వెంట మనుషులు లేకున్నా ఇందిరాగాంధీ ఎన్నికల్లో గెలిచారు. రాజకీయ పరిణామాలు పరిస్థితులను బట్టి ఎలా మారతాయో అనడానికి ఇదో ఉదాహరణ. రాజకీయాల్లో వెంట సైన్యం ఉండడం కాదు.. ప్రజల్లో బలం ఉందా? అనేది ముఖ్యం. పదేళ్ల భారాస హయాంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టాం. ప్రజలకు ఇన్ని మంచి పనులు చేసినా... 60 లక్షల సభ్యత్వాలున్నా.. ఎందుకు ఓడిపోయామో ఆత్మవిమర్శ చేసుకోవాలి. సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా.. ఆ ప్రాంతంలో మనం ఓటమి పాలయ్యాం. రాశి కాదు.. వాసి ముఖ్యం. క్రియాశీలక సభ్యులు ముఖ్యం. భారాస పార్టీ రాష్ట్ర కమిటీ మినహా.. మిగతా అన్ని కమిటీలను రద్దు చేస్తున్నా. పక్షం రోజుల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం కావాలి. సభ్యత్వ నమోదు పూర్తయిన తర్వాత.. అన్ని స్థాయుల కమిటీలను నియమించుకుందాం. ప్రతి నియోజకవర్గంలో కనీసం 200 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇద్దాం.



## నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన జిల్లా కలెక్టర్.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 27**

నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జీఓ కు అనుగుణంగా నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారం సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలె క్టర్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీపీఆర్ఓ ఏడుకొండలు, సీపీఓ శ్రీనివాసాచారి, డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు దండి సంతోష్ కుమార్, సయ్యద్ లాయక్ పాషా, హింగే శ్రీనివాస్, టీవీ నారాయణ, సయ్యద్ ఆసిఫ్ అలీ సదత్, దాసరి దేవేందర్, కాంబోజు ముత్తయ్య, ఏదుల తిరుపతి, మ్యాన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సిద్ధాంతం ముసుగులో రాజీ బాట?

### మల్లోజుల వేణుగోపాల్ ప్రస్థానంపై చర్చలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు):**



దశాబ్దాల పాటు సాయుధ పోరాటమే సామాజిక మార్పుకు మార్గమని ప్రచారం చేసిన నాయకత్వం, ఇప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థ వైపు మళ్లడం రాజకీయ వర్గాల్లో, సామాజిక వేదికల్లో చర్చనీయాంశంగా మారింది. మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వహించిన మల్లోజుల వేణుగోపాల్ గతేడాది విడుదల చేసిన ప్రకటనపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**బ్యాలెట్ బాటపై సందేహాలు**

భారతదేశంలో ఇకపై సాయుధ పోరాటం అవసరం లేదని, ప్రజాస్వామ్య మార్గాల ద్వారానే మార్పు సాధ్యమని వేణుగోపాల్ పేర్కొనడం ఉద్యమ వర్గాల్లో ఆశ్చర్యానికి గురిచేసిందని విశ్లేషకులు అంటున్నారు. ఆయుధాలు, నిధులతో సహా సభ్యులు బయటకు రావాలని చేసిన పిలుపు కూడా చర్చనీయాంశమైంది. గతంలో పార్లమెంటరీ వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించిన నాయకత్వం ఇప్పుడు అదే వ్యవస్థలో భాగస్వామ్యం కోరడం వెనుక వ్యూహం ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**కేంద్రంతో అవగాహనలున్నాయా?**

కొన్ని వర్గాల వాదనల ప్రకారం, కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ మార్పు జరిగిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేశాన్ని మావోయిస్టు ప్రభావం నుంచి పూర్తిగా విముక్తం చేయాలన్న ప్రణాళికలో భాగంగానే ఈ ప్రకటన వచ్చిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అధికారికంగా ఎటువంటి నిర్ధారణ వెలువడలేదు.

**భద్రతా పర్యవేక్షణలోనే జీవితం?**

ప్రస్తుతం వేణుగోపాల్ భద్రతా పర్యవేక్షణలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఒకప్పుడు అడవుల్లో గెరిల్లా పోరాటానికి ప్రతీకగా నిలిచిన నాయకుడు, ఇప్పుడు వ్యవస్థ పరిరక్షణలో జీవనం సాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మిగిలిన సభ్యులను బయటకు రప్పించేందుకు ఆయనను వేదికగా ఉపయోగిస్తున్నారనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**అమరవీరుల త్యాగాలపై ప్రశ్నలు**

సుదీర్ఘ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వేలాది మంది కార్యకర్తల త్యాగాలకు సమాధానం ఏమిటని బాధిత కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి. పోరాటం పేరుతో జీవితాలు అర్పించిన వారిని గుర్తు చేసుకుంటూ, ఇప్పుడు మారిన రాజకీయ పరిస్థితులపై వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజల ముందుకు రావాలన్న డిమాండ్**

సిద్ధాంత మార్పు వెనుక అసలు కారణాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి. పోరాటం నుంచి రాజీ బాటకు వచ్చిన ఈ మార్పు వ్యక్తిగత నిర్ణయమా, రాజకీయ వ్యూహమా అన్న అంశంపై మరింత స్పష్టత అవసరమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## బాలల భద్రత, రక్షణ, సంక్షేమంపై అవగాహన.

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 27:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం వేములవాడ పట్టణంలోని 10వ వార్డు లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో బాలల భద్రత-రక్షణ-సంక్షేమం అనే అంశంపై ఆవగహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు, వార్డ్ ప్రజలకూ పిల్లల రక్షణ, భద్రత, సంక్షేమం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, వార్డ్ కౌన్సిలర్ సిరిగిరి సంగీత-శ్రీకాంత్ తో పాటు జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజాం, డిఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

- తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జై తెలంగాణ ,జై కేసీఆర్ అంటూ నేతల నినాదాలు...

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 27:**



వేములవాడ పట్టణంలో ఘనంగా భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ చౌక్ లో ని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. వాహనదారులకు స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బి ఆర్ స్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు అరిగోసపడుతున్నారని , తెలంగాణ రాష్ట్రఙ కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. ప్రజలంతా బాపు కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో ఉద్యమం కొనసాగిందని గుర్తు చేశారు. 26 ఏండ్ల ప్రస్థానంలో 13ఏండ్లు ఉద్యమ పార్టీగా ఆ తర్వాత 10 ఏండ్లు పాలక పార్టీగా ఎన్నో చారిత్రక ఘట్టాలకు, అభివృద్ధి నమూనాకు వేదికగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే పదాలకే కొత్త భాష్యం చెబుతూ దేశానికే మార్గదర్శకంగా బీఆర్ఎస్ నిలిచిందని కొనియాడారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ శాఖ కార్యకర్తలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 27**



ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షుడు కునబోయిన రఘు గ్రామస్థాయి జెండాను, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి మండలస్థాయి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ నాయకత్వంలో పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. కరువు, సాగునీటి , నిరుద్యోగ సమస్యలతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం 14 ఏళ్లు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. పార్లమెంటు సాక్షిగా, ఆమరణ నిరాహార దీక్షలతో అన్ని పార్టీల మద్దతు కూడగట్టి తెలంగాణ కలను సాకారం చేశారని తెలిపారు.పదేళ్ల పాలనలో సాగునీరు, వ్యవసాయం, విద్య, ఉపాధి రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు అంతగిరి భాస్కర్, మామిడి తిరుపతి, కునబోయిన రఘు, మీసం శ్రీనివాస్, ఏడవెల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.

## స్వర్ణ దేవాలయంలో మంత్రి అడ్లూరి, పొనుగోటిల ప్రత్యేక పూజలు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 27:**



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు లు పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం అమృత్‌సర్ లో గల స్వర్ణ దేవాలయంలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుడికి ఆర్థిక చేయూత

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 27**



జవారిపేట గ్రామానికి చెందిన దామెరా స్వామి అనే వ్యక్తి స్థానిక పాఠశాలలో ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అయితే ఐదు రోజుల క్రితం ఆయనకు ఆకస్మాత్తుగా అధిక రక్తపోటు సమస్య తలెత్తి, రక్తం గడ్డకట్టడంతో కోమా స్థితిలోకి వెళ్లారు. వెంటనే కుటుంబ సభ్యులు సమీప ఆసుపత్రికి తరలించగా వైద్యులు అత్యవసర చికిత్స ప్రారంభించారు. ఇప్పటికే ఉన్నంత మొత్తాన్ని ఖర్చు చేసినప్పటికీ, మెరుగైన చికిత్స కోసం మరింత ఆర్థిక సహాయం అవసరమని వైద్యులు తెలిపారు. దామేర స్వామి పేద కుటుంబానికి చెందినవారు కావడంతో ఈ పరిస్థితి కుటుంబంపై భారంగా మారింది. ఇద్దరు చిన్నారులు ఉండటంతో కుటుంబం ఆందోళనలో ఉంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ టీచర్స్ మండల మాజీ అధ్యక్షుడు నాగసముద్రాల బాలకృష్ణ, సహచర ఉపాధ్యాయులు మహేందర్, మనోజ్ , పూర్వ విద్యార్థులు, స్నేహితులు స్పందించి, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న స్వామిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. తోటి ఉపాధ్యాయుడి పరిస్థితి పట్ల చలించిన వారు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. దామేర స్వామికి ఆర్థిక సహాయం అందించేవారు ఫోన్ పే 9177452963 కు పంపించాలని వారు కోరారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆర్థిక సహాయం అందించిన సహచర ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులకు, స్నేహితులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ బాబు, తిప్పారపు వంశీ, రాజశేఖర్, ప్రవీణ్ లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రా అలంకరణ కార్యక్రమానికి హాజరైన ప్రజా ట్రస్ట్ చైర్మన్

**(కపిల్ వాగ్మారే, ప్రజాతీర్పు బైంసా) ఏప్రిల్ 27**



ఈ రోజు కుబీర్ మండలం పల్సి గ్రామానికి చేందిన సబ్బిడి రాజు గార్ల కుమారుల నూతన వస్త్రా అలంకరణ కార్యక్రమానికి వారి ఆహ్వానం మెరకు మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ గారు హాజరవ్వడం జరిగింది.వీరితో పాటు మాజీ ఎంపీపీ ముధోల్ సుభాష్ పటేల్, కొండా సాయిప్రసాద్ గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# గులాబీ దళం సంబురాలు.. బీఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవం

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్, ఏప్రిల్ 27)**



తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ బీఆర్ఎస్ పార్టీనేనని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని చింతకుంటలో గల పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ పిలుపుమేరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో గులాబీ జెండాను ఆవిష్కరించిన అనంతరం చల్ల హరిశంకర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక ప్రాంతీయ పార్టీ అవసరమనే లక్ష్యంతో టీఆర్ఎస్ పార్టీని స్థాపించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మక పాత్ర పోషించారని అన్నారు. అనంతరం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి పదేళ్లపాటు తెలంగాణను దేశంలోనే అభివృద్ధి పరంగా అగ్రగామి రాష్ట్రంగా నిలిపారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బలమైన పునాదులు వేసిన కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని హరిశంకర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు తమ ఇంటి పార్టీగా భావిస్తున్నారని, ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అద్దం పట్టే పార్టీగా బీఆర్ఎస్ నిలిచిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ, ప్రతి పక్షంగా ప్రజల తరపున ఉద్యమిస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్‌తో పాటు కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, నలువాల పుష్పలత-రవీందర్, అలీ, గడ్డి ప్రదీప్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పార్టీ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర మైనార్టీ విభాగం అధ్యక్షుడు మీర్ సౌకత్ అలీ, బీఆర్ఎస్‌వి నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫైడ్ జంతువులను మాత్రమే వారసంతల్లోకి అనుమతించండి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 27**



గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, కావాలని దాష్టీకాన్ని ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈదుల్ అజ్హ బక్రీద్ పండుగ నిర్వహణకై సహకరించాలని ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నగర ఇస్లామీయ ధార్మిక పండితులు, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు సోమవారం కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్ర, సీపీ గౌష్ ఆలంలను వారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ బక్రీద్ లో ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు, చిన్న చిన్న దూడలు వంటివి లేకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. వెటర్నరీ డాక్టర్లు ధృవీకరించిన సర్టిఫైడ్ జంతువులను మాత్రమే కొనుగోలు చేయాలని, వారసంతల్లో ఆవులు వెళ్లకుండా ఈ బక్రీద్ మాసం సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఖుర్బానీ కోసం ఆరోగ్య కరమైన జంతువులు ఉండేట్లు చూసుకోవాలని, చట్ట పరిధిలో ఉండి పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అతిక్రమించే పనులు చేయొద్దని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. జంతువులు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు ఆపితే వారికి సహకరించాలని, గోరక్షకుల ముసుగులో దుండగులు ఆపేపక్షంలో తక్షణమే 100కు కాల్ చేయాలని, సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అల్లరి మూకలపై, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాలోని పశువుల సంతల్లో వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని, వెటర్నరీ డాక్టర్ల చేత సర్టిఫైడ్ చేయబడిన పశువులను మాత్రమే సంతల్లోకి అనుమతించాలని కోరారు. ఈఅంశంపై అన్ని పార్టీలతో కలిసి జిల్లా స్థాయిలో కలెక్టర్, సీపీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో జమియతుల్ ఉలమా జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తీ ఘియాస్ మొహియుద్దీన్, జిల్లా సున్నీ ఉలమా బోర్డు అధ్యక్షుడు మౌలానా అలీమొద్దీన్ నిజామీ, జమియత్ ఆహిలే హాదీస్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సమీ, సదర్ ఖాజీ హఫీజ్ మన్కబత్ షాఖాన్, సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి సిటీ జమియతుల్ ఉలమా ఉపాధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్ ముఫ్తీ నదీమ్ హఫీజ్ అస్గర్ అలీ హఫీజ్ అబ్దుల్ జబ్బార్ ఎంఐఎం కార్పొరేటర్లు ఇబ్రహీం మాజిద్ హుస్సేన్ నాయకులు అసదుల్లా బేగ్ బాబుజానీ లయన్ గఫ్ఫార్ లింగంపల్లి శ్రీనివాస్ అసిమ్ మజారోద్దీన్ గాలి రాజు సురేశ్ అక్బర్ అలీ వాజిద్ అలీఖాన్ సాజిద్ మెరాజ్ షబ్బీర్ ఖాలీద్ ఖదీర్ ఖాన్ కౌసర్ మజీద్ అధ్యక్షుడు డాక్టర్ యునూస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూరారం, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు)**



భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఉమ్మడి 129 సూరారం డివిజన్ పరిధిలో పార్టీ జెండా పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం శివాలయనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మరియు డివిజన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యమ కాలం నుండి నేటి వరకు పార్టీ కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి కొండంత అండ అని కొనియాడారు. పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశానుసారం డివిజన్ లోని ప్రతి బస్తీలో జెండా పండుగను పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డివిజన్ లోని వివిధ ప్రాంతాలైన షాపుర్ నగర్ , న్యూ శివాలయం నగర్ , స్కందానగర్ , విశ్వకర్మ కాలనీ ?లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు.



# ఎండాకాలంలో ట్రాఫిక్ సిబ్బంది రక్షణకు చలువ కళ్లద్దాల పంపిణీ

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**(వి.వెంకటేష్.ప్రజాతీర్పు మంచిర్యాల టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 27**

రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చలువ కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఎండాకాలంలో ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది ఎండ వేడిమి నుండి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వహించే సమయంలో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చలువ కళ్లద్దాలను అందజేస్తున్నామని తెలిపారు. విధుల పరంగా గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ వేడిమి ప్రభావం నుండి రక్షణ పొందేందుకు తరచుగా ఎక్కువగా నీళ్లు త్రాగాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఆర్.ఐ.రమేష్, ఎస్.ఐ.హరిశేఖర్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను అష్టకష్టాల పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తూకంలో జాప్యం
- బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 27:**



తెలంగాణ రాష్ట్రం లో మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అష్ట కష్టాల పాలు చేస్తుందని బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ఓ ప్రకటనలో ఆరోపించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్న తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారని, ఇంకా కొన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికే నోచుకోలేదని వాపోయారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని బీరాలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి ప్రజా పాలనలో నానా యాతలు పడుతున్నారని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ రైతు బీమా రైతు భరోసాలను సక్రమంగా అందించడం లేదని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం సకాలంలో తూకం వేయకపోవడంతో అకాల వర్షాలు కురిసినట్లయితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాల్లో యుద్ధ ప్రాతిపదికన తూకం ప్రారంభించి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# క్యాచ్ ఆఫ్ వాక్సినేషన్ కార్యక్రమం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 27**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత సోమవారం క్యాచ్అప్ వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రచార కార్యక్రమంలో వాక్సినేషన్ శిబిరమును కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించడం జరిగినది అదేవిధంగా కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించి తగు ఆదేశాలు సూచనలు ఇవ్వడం జరిగినది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారము సాధారణ టీకా కరణ ఇమ్యూనికేషన్ కార్యక్రమంలో భాగంగా తప్పిపోయిన వారందరికీ వాక్సినేషన్ చేయడానికి కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆదేశానుసారము ఏప్రిల్ నెలలో జూలై నెలలో అక్టోబర్ నెలలో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది ఇందులో భాగంగా ఈరోజు కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాచప్ ప్రచార కార్యక్రమంలో ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉపకేంద్రముల పరిధిలో తప్పిపోయిన మిస్ అయిన పిల్లలకు డ్రాపోటు పిల్లలకు టీకాలు ఇప్పించడము జరుగుతుంది అందువలన వైద్యాధికారులు ఉపకేంద్రముల వైద్య సిబ్బంది అన్ని రకాల వ్యాక్సినేషన్లను తీసుకొని వెళ్లాలని ముఖ్యంగా విజిల్స్ రూపంలో నిర్మూలన కోసం చర్యలు చేపట్టాలని విజిల్స్ రూబెళ్ళతో పాటు విటమిన్ ఏ ద్రావణమును త్రాగించాలి అదేవిధంగా మన జిల్లాలోని హైరిస్క్ ప్రాంతాలను గిరిజన ప్రాంతాలను వలస ప్రాంతాల్లోని జనాలను పట్టణ బస్తీలు టీకాలపై వ్యతిరేకత ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ఉన్న మత పెద్దలు స్థానిక ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులను ఎన్జీవోల సహకారంతో వ్యాక్సినేషన్ కార్యక్రమంలో నిర్వహించాలని అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే కార్యక్రమంలో నిర్వహించాలని పిల్లల వివరములను దగ్గర ఉంచుకొని పిఎసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మైక్రో యాక్షన్ ప్లాన్ ద్వారా చర్యలు చేపట్టాలని ఆదేశించినారు అన్ని రకాల టీకాలను అందుబాటులో ఉంచుకొని ముఖ్యంగా నిర్మాణ ప్రదేశాలు ఇటుక బట్టీలు వలస ప్రాంతాల లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉదయమే ఈ కార్యక్రమాలను పూర్తిచేయాలని పట్టణ ప్రాంతాలలో పట్టణ బస్తీలలో సాయంత్రము నిర్వహించాలని ఆదేశించినారు టీకాతో నివారించగల వ్యాధుల పైన పర్యవేక్షణ చేయాలని ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో మాస్ మీడియా కార్యక్రమాలు ప్రచార కార్యక్రమాలు నిర్వహించను అదేవిధంగా ప్రజలలో అవగాహన కలిగించిన అందరికీ టీకాలను అందుబాటులోకి తేవడం ఇప్పించడము అవగాహన కల్పించడం జరుగుతుంది అదేవిధంగా ఈరోజు కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నలుగురు పిల్లలకు వ్యాక్సినేషన్ ఇవ్వడము ఏడుగురు పిల్లలకు హెచ్పివి వ్యాక్సినేషన్ ఇప్పించడం జరిగినది కావున జిల్లాలోని ఆరోగ్య వైద్య సిబ్బంది వైద్యాధికారులు ఈ కార్యక్రమం పైన దృష్టి పెట్టి తమ పరిధిలోని అన్ని గ్రామాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాలను నిర్వహించి అందరికీ టీకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించినారు అదేవిధంగా కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించి తగు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియజేయాలని ఆదేశించినారు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని అన్ని రకాల మందులు ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సిబ్బంది సమయపాలన పాటిస్తూ వైద్య సేవలు అందించాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ వారి సిబ్బంది డాక్టర్ వంశీకృష్ణ వారి సిబ్బంది మరియు డిపిహెచ్ఎన్ ఆర్ఎస్ పద్మ పాల్గొన్నారు జిల్లాలో మాస్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుంది



# ప్రజా సంక్షేమం కోరే పార్టీ బి ఆర్ ఎస్

## బి ఆర్ ఎస్ నాయకుడు అయిల్నేని సాగర్ రావు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 27.**

సోమవారం బీఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాల క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన జగిత్యాల పట్టణ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అయిల్నేని వెంకటేశ్వర్ రావు , సాగర్ రావు చేశారు, ప్రజా సంక్షేమం కోరే పార్టీ బి ఆర్ ఎస్ అని, రాబోయే కాలంలో మళ్ళీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు నాయకులు. పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ కోరుకంటి రాం, దయాల మల్లారెడ్డి, గంగిపెల్లి శేఖర్, పెండెం గంగాధర్ పార్టీ వార్డ్ ఇంచార్జిలు మరియు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 27**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి ఎం ఎన్ ఆర్ గార్డెన్స్ లో ఆదివారం జరిగిన బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారపు దేవమ్మ- చిన్నరాజం, కుమార్తె సాహితీ-స్వరూప -రాజేందర్ గార్ల వివాహ వేడుకల్లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం. వంశీకృష్ణ, తో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి-రమేష్ బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు,చిలుముల శంకర్ బండి ప్రభాకర్. మునిమంద రమేష్ సత్తిబాబు. వివాహ వేడుకల్లో పాల్గొన్న పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు..

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే కెసిఆర్ సీఎం కావాలి

- బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షుడు సింహాచలం జగన్
- మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ వేడుకలు

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఏప్రిల్ 27:**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో భారాస పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ పార్టీ జెండా ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం తెలంగాణ అస్తిత్వం కోసం, తెలంగాణ రాష్ట్రం సాధన కోసం కెసిఆర్ స్థాపించిన పార్టీ నేటికి 25 వసంతాల పూర్తయి ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో రాష్ట్రం స్వర్ణ యుగం లా విలసిల్లిందన్నారు. తెలంగాణ జాతిని ఏకం చేసి, స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారం జలంధర్ రెడ్డి, శానబండ సర్పంచ్ గాదం భాస్కర్, రాజారాంపల్లి ఉప సర్పంచ్ మెరుగు జానీ, తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ నాయకులు అల్లె వెంకటేష్ యాదవ్, రామడుగు రాజేష్, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం,ఇప్పల రాజు, మేకల రాజేశం,మైలారపు సతీష్, తనుగుల జగతి, కోడి గంగయ్య, అన్నమనేని శ్రీపతి రావు, వనం రమణ, ఉప్పు రాజయ్య, చెల్పూరి లచ్చయ్య, తుర్క రాంరెడ్డి, గంగాధరి రాజేష్, సబ్బ రవి, దేవి నరేష్, గాజుల నరేష్, బత్తిని రవి, మంతెన సతీష్, బొంగాని సురేష్, వేణు, భాస్కర చారి, మ్యాకల అనిల్, గాజుల వెంకటేష్, ముక్తి చందు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**నిర్మల్, ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు ):**



ప్రజావాణి దరఖాస్తులను త్వరి తగతిన పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ అక్విజిషన్ నాయక్వాడి జల కుమారి అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ అక్విజిషన్ జల కుమారి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యం -వారంలోగా పరిష్కారం తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 27**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందువల్ల ప్రజల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను వారానికి మించి పెండింగ్‌లో ఉంచొద్దని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 226 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, వారం రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇప్పటికీ వారానికి మించి పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రత్యేకంగా పలు శాఖల్లో అధిక సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, వాటిని వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు సంబంధిత శాఖలకు బదిలీ కావడంలో ఆలస్యం జరిగినా, ప్రజావాణి ఆన్‌లైన్ వ్యవస్థలో దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా, దరఖాస్తుపై తీసుకున్న చర్యల వివరాలను అర్జీదారునికి తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన వేదికగా ఉన్నందున, అధికారులంతా బాధ్యతాయుతంగా స్పందించి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షున్ని సన్మానించిన పట్టణ అంగన్వాడి పాఠశాలల టీచర్స్

**ఖానాపూర్, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ఖానాపూర్ 11వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన రాజుర సత్యంనీ నివాస గృహంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఖానాపూర్ పట్టణ అంగన్వాడి టీచర్స్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలోని ప్రతి ఒక్క అంగన్వాడి కేంద్రాలలో ఎటువంటి సమస్యలు ఉన్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ సహాయ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని అంగన్వాడి విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహార విలువలు కలిగిన ఆహారాన్ని అందజేయాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్యను వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.




## నిర్మల్ పోలీస్... మీ పోలీస్

- 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా గాంజా వినియోగంపై జిల్లాలో ఉక్కుపాదం
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ , ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు ):**

99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గాంజా వినియోగం, అక్రమ రవాణాపై జిల్లాలో కఠిన చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "గాంజా గస్తీ" బ్యానర్‌ను ఆవిష్కరించారు.జిల్లాలో గాంజా వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,జిల్లా వ్యాప్తంగా గాంజా వినియోగం, రవాణా, విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.యువతను గాంజా వంటి మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.గాంజాను పూర్తిగా తరిమికొడతాం... జిల్లాలో మాదక ద్రవ్యాలకు చోటు లేకుండా చేస్తాం అని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, ఎక్కడైనా గాంజా విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



## భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట ఏప్రిల్ 27 ప్రజాతీర్పు**

తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రం సాధించుకొనట కోసం ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి 26వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ పరిధిలోని 23 మరియు 12 వార్డులలో జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ ఏర్పాటు చేసిన ఈ భారత రాష్ట్ర సమితి వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది అని తెలుపుతూ జమ్మికుంట పట్టణ ప్రజలకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుంచూ రమాదేవి వార్డు అధ్యక్షులు పసునూటి శ్రీకాంత్,నాగపురి శ్రీనివాస్,ఉడుత రమేష్, అమీర్, దేవరాజు నదీమ్, జాఫర్, నజీర్, ఖాజా, శివ పాల్గొన్నారు.



## ఘనంగా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖానాపూర్, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం లో నీ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని,ఖానాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజ గంగన్న పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గౌరీకర్ రాజు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నిర్మాణానికి నిధులు కేటాయించండి

### డీసీసీ అధ్యక్షులు గాజెంగి. నందయ్య...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 27.**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి జగిత్యాలలో సర్వేనెంబర్ 218 ధరూర్ క్యాంపులో కేటాయించిన ఒక ఎకరం స్థలానికి కార్యాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను డిసిసి అధ్యక్షులు నందయ్య కోరారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి జిల్లా లో కార్యాలయం ఏర్పాటు కు ఏర్పాట్లు జరుగుతున్నాయని, స్థలం ఎంపిక కాగానే కార్యాలయం నిర్మాణానికి అవసరం అయ్యే నిధులు కేటాయించి, పార్టీ కార్యాలయం నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని, తొందరలోనే జగిత్యాలలో కార్యాలయం ఏర్పాటుకు అవసరం అయ్యే నిధులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు గాజెంగి. నందయ్య, పీసీసీ సెక్రటరీ బండ. శంకర్,పీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గుంటి. జగదీశ్వర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేశ్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళల ఆర్థిక సాధికారతకు భారీ ఊతం:

### మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.

**(గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 27**



తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ) మహిళల ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకంపై మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో ప్రభుత్వం బీసీ వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 1,000 మందికి 100% సబ్సిడీతో ఆధునిక కుట్టు మిషన్లు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు. నైపుణ్యం ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని స్వయం సమృద్ధి సాధించవచ్చని, గ్రామీణ--పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి పథకాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## మహీంద్రాలో 300 అప్రెంటీస్ ఉద్యోగాలకు అవకాశం

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 27**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ శుభవార్త అందించింది. మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఆటోమోటివ్ డివిజన్, జహీరాబాద్ (సంగారెడ్డి)లో అప్రెంటీస్ పోస్టుల భర్తీకి అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్‌డీఏ) వి. శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహీంద్రా సంస్థలో మొత్తం 300 అప్రెంటీస్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈవీ వెహికల్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ సపోర్ట్ ఆపరేషన్స్ విభాగంలో శిక్షణతో కూడిన ఉపాధి కల్పించనున్నట్లు వెల్లడించారు. అర్హతల వారీగా ఖాళీలు ఇలా ఉన్నాయి. ఎస్ఎస్సీ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులకు 100 పోస్టులు, ఇంటర్మీడియట్ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులకు 100 పోస్టులు, అన్ని ఐటీఐ ట్రేడ్స్ అర్హత కలిగిన పురుషులు, మహిళలకు మరో 100 పోస్టులు అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు. ఎస్ఎస్సీ అర్హత కలిగిన వారికి నెలకు రూ.12,000 స్టైపెండ్, రూ.1,000 హాజరు బోనస్ ఇవ్వనుండగా, ఇంటర్మీడియట్ మరియు ఐటీఐ అర్హత కలిగిన వారికి నెలకు రూ.14,300 స్టైపెండ్‌తో పాటు రూ.1,000 హాజరు బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, విద్యార్హతల సర్టిఫికెట్లు వెంట తీసుకురావాలని సూచించారు. అప్రెంటీస్‌పై ఆసక్తి ఉన్న వారు తమ వివరాలతో పాటు అవసరమైన పత్రాలతో ఈ నెల 30వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో హాజరుకావాలని అధికారులు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన అభ్యర్థులు నిర్ణీత తేదీన ఇంటర్వ్యూకు హాజరై ఉపాధి అవకాశాన్ని పొందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ కోరారు.



## సీతారాంపూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 27**

కరీంనగర్ నగరంలోని 23వ డివిజన్ సీతారాంపూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. స్థానిక కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆర్ టి స్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలాగని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ, ఏఈ అధికారులు, కాలనీ వాసులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలిలో ఘనంగా గులాబీ పండుగ. బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు వైభవంగా

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) ఏప్రిల్ 27 :-**



మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి నియోజకవర్గంలోని మౌలాలి డివిజన్‌లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భవించి విజయవంతంగా ఇన్నేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. మౌలాలి ప్రధాన చౌరస్తాలో మొహమ్మద్ ఉస్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, జేఏసీ వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ నేడు రాష్ట్ర అభివృద్ధికి చిరునామాగా నిలిచిందన్నారు. కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుల త్యాగాలు మరువలేము నాయకుడు ఉస్మాన్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారుల కృషితోనే నేడు స్వరాష్ట్రంలో ఆత్మగౌరవంతో జీవిస్తున్నామని అన్నారు. ఉద్యమకారుల త్యాగాలను పార్టీ ఎన్నటికీ మరవదని, వారికి ఎల్లప్పుడూ సముచిత గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భాగ్యానందరావు, ఉషశ్రీ, అమీనుద్దీన్, సత్తయ్య, వంశీ, ముదిరాజ్, మారుతి ప్రసాద్, బుద్ధి నర్సింగ్ రావు, సాదిక్, కిరణ్, జోగు శ్రీనివాస్, శైలేందర్, దుర్గేష్, స్వామి, నవాబ్, గణేష్, సంతోష్ గుప్తా, దినేష్, సాయి, రాందాసు, మదన్, బాలస్వామి పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# గోమాతకు గౌరవం దక్కాలి

- ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి
- గోశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు)**

హైందవ సమాజం తల్లిగా భావించే గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం, సిద్దిపేట జిల్లా. పీఠాధిపతులు, విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ప్రధాన కార్యదర్శి బోనకుర్తి విఠల్ పేర్కొన్నారు. సోమవారం గో సమ్మాన్ ఆహ్వాన అభియాన్ పిలుపు మేరకు బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డికి గోమాతలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో గోమాత ను రక్షించేందుకు గోవధ నిషేధం చట్టం ఉన్నప్పటికీ ఎక్కడ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం నిర్బంధంగా గోవధ నిషేధం చట్టాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా గోమాతకు ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలన్నారు. దేశమంతటా గో సేవ సక్రమంగా సమానంగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆవు పేడ గోమూత్రం ప్రాముఖ్యతను వ్యవసాయ మరియు ఇతర ఉపయోగాలలో పెరిగేలా పరిశోధన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయంలో రసాయన ఎరువులు నిరోధిస్తూ గో ఆధారిత వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అన్ని రాష్ట్రాల్లో గోశాలలకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గోవుల కోసం ప్రభుత్వం పశుగ్రాసాలను పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో గోశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గుహతులకు పాల్పడే వారికి, గోవుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారికి జీవిత ఖైదు వంటి కఠినమైన శిక్షలను అమలు చేయాలన్నారు. గోశాలలకు స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి హైదరాబాద్ పశ్చిమ జిల్లా యువ ప్రభారి పుట్ట వినయ్ గౌడ్, బీరంగూడ గోశాల రాజస్థానీ గేర్ మండలి సభ్యులు దీపక్, పరమేశ్వర్, బచనారాం, ఓం ప్రకాష్, రాకేష్, లక్ష్మణ్, చేతన్, కైలాస్ మీనా, ముఖేష్ పూరి, గోకుల్ సింగ్, రామావుతార్, శుక్లాలాల్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**నిర్మల్,ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు) :**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల ఆత్మగౌరవ ప్రతీక. నిర్మాణ ప్రక్రియలో అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. లబ్ధిదారుల దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టవద్దు. ఏ ఒక్క ఫైలు కూడా అధికారుల వద్ద వారం రోజుల కంటే ఎక్కువ సమయం ఉండకూడదు అని స్పష్టం చేశారు. సిబ్బంది కొరత ఉంటే తక్షణమే అధికారులను డిప్యుటేషన్‌పై తెచ్చుకొని పనులను పరుగులు పెట్టించాలని సూచించారు. ప్రతి దశలోనూ పనులను 'క్లోజ్లీ మానిటర్' చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

### ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోలేని ( బేస్మెంట్ లెవెల్)

స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాలు లేదా బ్యాంకుల నుంచి రుణం అందేలా చర్యలు తీసుకోవాలని, దశల వారీగా హౌసింగ్ కార్పొరేషన్ నుంచి మంజూరయ్యే నిధుల ద్వారా రుణం తీర్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఎంపీలు గడ్డం నగేష్, గడ్డం వంశీ, ఎమ్మెల్సీలు దండే విఠల్, అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, పాయల శంకర్, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీశ్ బాబు తదితరులు పాల్గొని జిల్లాలోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్, ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ హరిత, నిర్మల్ కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఇళ్ల మంజూరు, పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో సిద్దిపేట్ విద్యార్థుల గెలుపు

**సిద్దిపేట, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు ప్రతినిధి )**



సిద్దిపేట్ జిల్లా గోల్ షట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా నుండి నల్గొండ పాత నల్గొండ జిల్లా మోత్కూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలకు పాలుగోనారు సిద్దిపేట్ జిల్లా గోల్ షట్ బాల్ అసోసియేషన్ తరుపున పాలుగోనారు మన జిల్లా మంచి నైపుణ్యం కనపర్చి బాలికల రెండవ బహుమతి పొందారు. అన్ని ప్రెసిడెంట్ జంగిడి శ్రీనివాస్ సభ్యులతో కలిసి అర్చన, అక్షయ,సంధ్య, హర్షప్రియ, నక్రాస్తా,పూజా, కృపరాణి,శ్రీమేదా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి బస్స మహేష్ కనకయ్య, శేకర్ పాలుగోన్నారు.



## అనారోగ్యంతో ఉన్న బొంకూరి మధును పరామర్శించిన ఐఏఎస్ అధికారి నరహరి

**గోదావరిఖని, ఏప్రిల్ 27 ( ప్రజా తీర్పు)**

అనారోగ్యంతో చికిత్స పొందిన సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధును కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆదివారం సాయంత్రం గోదావరిఖనిలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందిన మధు ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా నరహరి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. నరహరితో పాటు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, భయ్యగోని శ్రీనివాస్ గౌడ్, ఆకునూరి బాల అంకుష్, గద్దల శశిభూషణ్, జనగామ రాజనర్స్, దుబాసి బొందయ్య, బూడిద మహేందర్, గొర్రె నర్సింగరావు, పుల్లూరి మహేందర్, శనిగరపు పోచయ్య, కనకం గణేష్, శనిగరపు రామస్వామి, మూగల మహేష్, రామంచ తిరుపతి పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఐఏఎస్ అధికారి నరహరికి ఘన సన్మానం

**గోదావరిఖని, ఏప్రిల్ 27 ( ప్రజా తీర్పు):**



కేంద్ర ప్రభుత్వంలో జాయింట్ సెక్రటరీగా పదోన్నతి పొందిన సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం బసంత్‌నగర్‌లోని ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహించిన నరహరి ఇటీవల కేంద్ర ప్రభుత్వ ల్యాండ్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు తినిపించి, బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య, జిల్లా కో-కన్వీనర్ ఆకునూరి బాల అంకుష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కో-కన్వీనర్ పుల్లూరి మహేందర్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, రామంచ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్. రామచంద్రరావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**రామగుండం, ఏప్రిల్ 27 ( ప్రజాతీర్పు):**



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు జన్మదినం సందర్భంగా రామగుండంలోని తబిత ఆశ్రమంలో సోమవారం సేవా కార్యక్రమాలతో కూడిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు. సంధ్యారాణి మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, అనాధ పిల్లల పట్ల సేవాభావంతో ముందుకు రావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతం కోసం ఎన్. రామచంద్రరావు చేసిన కృషి విశేషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు తడగొండ నరసన్న, మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, మెరుగు నరేష్ గౌడ్, బోడకుంటి సుభాష్, పరకాల మురళి గౌడ్, బియ్యాల మహేందర్, చిలువేరు కుమార్, సింగారం శ్రీకాంత్, సునాని లలిత్ తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



## మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామం లో ఐ కె పి సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ మట్టెల రమేష్.

**వంజరపు ఎల్లం , ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామ సర్పంచ్ మట్టెల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఐకెపి సెంటర్ ను ప్రారంభించి, కొనుగోలు ప్రారంభించారు. ఇప్పటికే హమాలి, గన్ని బ్యాగులు ( గోనె సంచులు ) వచ్చి సిద్ధంగా ఉన్నాయని సీసీ సుల్తానా తెలియజేశారు. ప్రభుత్వం యాసంగి పంట చివరి గింజ వరకు కొంటుందని ఎవరు రైతులు దళారులను ఆశ్రయించ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో విగ్నేశ్వర్, ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి, సీసీ సుల్తానా, ఏపీఎం సుభాష్ గౌడ్, ఏ ఈ ఓ రజిత, జోగు హరీష్ గ్రామ సెక్రెటరీ శ్రీధర్, చిన్న మట్టెల నాగమణి, వార్డ్ మెంబర్స్ మట్టెల మమత, కంపే స్వరూప, ఆదర్శ రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**బీర్ పూర్, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు)**

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని హిందూ ఐక్య వేదిక నాయకులు సోమవారం రోజున తహసిల్దార్ సుజాత కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గోసంతతిని కాపాడాలని గో ఆరాధన దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా రాష్ట్రపతికి,ప్రధానికి, గవర్నర్ కి, సీఎం కి,కలెక్టర్లకు,తహసిల్దార్ లకు వినతి పత్రం అందజేస్తున్నామని హిందువులూ దైవంగా పూజించే గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో హిందూ ఐక్య వేదిక నాయకులు జలంధర్, హరీష్, అంకయ్య ,అశోక్, తదితరులు ఉన్నారు.




## మాసాయిపేట మండల కేంద్రంలో జనగణన 2027 మూడవ విడత శిక్షణ తరగతులు ప్రారంభం

**బీర్ పూర్, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు)**

మాసాయిపేట మండల కేంద్రంలో సోమవారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ మాసాయిపేట్ ప్రాంగణంలో జనాభా లెక్కలు 2027 నిమిత్తం మూడవ విడతలో భాగంగా మొదటిరోజు శిక్షణ తరగతులు ప్రారం భమైనవి. 30 మంది ఎంయుని లెటర్స్ ఐదు మంది సూపర్వైజర్స్ శిక్షణ తరగతులకు హాజరయ్యారు వీరికి ఫీల్డ్ ట్రైనర్స్ గా ఆంజనేయులు, సంతోష్ కుమార్ ఉన్నారు. చార్జ్ ఆఫీసర్ ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి మాట్లాడుతూ ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకొని ట్రైనింగ్ కు సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా నేర్చుకొని 2027 జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్లీనర్స్ కు సూచనగా తెలిపారు.



## వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుల డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు):**

పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, మండలాల్లో ఉన్న జర్నలిస్టులకు ఎస్ఎస్‌సీ అర్హత లేదా సీనియార్టీ ఆధారంగా అక్రిడేషన్ కల్పించాలని కోరారు. చిన్న పత్రికలకు పబ్లికేషన్ కేంద్రాల్లో మాత్రమే కాకుండా ఎంప్యానల్ ఉన్న పత్రికలకు జిల్లా స్థాయిలో జీవో ప్రకారం రెండు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని సూచించారు. మండలాల్లో అనవసర వెరిఫికేషన్ పేరుతో ఇబ్బందులు కలిగించకుండా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఫణి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు మారం తిరుపతి రెడ్డి, బోయిని వినోద్, షాబీర్ భాషా, కార్యవర్గ సభ్యులు పిట్టల పరమేష్, జి.సాగర్, నూక రామదాసు, గోపీకృష్ణ, సుమన్, సంతోష్, రవి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం లో జరిగిన మహనీయుల జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ద్వారంపూడి నాగిరెడ్డి

**కుత్బుల్లాపూర్, 27 ఏప్రిల్ (ప్రజా తీర్పు)**

నియోజక వర్గం సూరారం 292 డివిజన్ తెలుగుతల్లి నగర్ లో కరాటే శంకర్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరిగే మహనీయుల జయంతోత్సవాల కు అతిథిగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, హాజరై ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి కి శాలువాతొ పూలమాలతో సత్కరించారు , అనంతరం మాట్లాడుతూ కళాకారుడు,ఉద్యమనేత,ప్రజా గాయకుడు, కరాటే శంకర్, వారి మిత్ర బృందం ఈ మహనీయుల జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం నాకు చాలా గర్వంగా ఉందని శంకర్ అండ్ మిత్రబృందాన్ని అభినందించారు, నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు బాబా సాహెబ్ అంబేద్కర్, చూపిన బాటలో ముందుకు వెళ్లాలని , దేశానికి అంబేద్కర్, సేవలను కొనియాడారు , ఈ కార్యక్రమం లో ఆట పాటలతో ప్రజలను ఉర్రూతలూగించిన కళాకారుల బృందాన్ని అభినందించారు,అలాగే స్టేజి పై కూచిపూడి డాన్స్ ను ప్రదర్శించిన చిన్నారులను,ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం కావడానికి దోహదపడిన ప్రతిఒక్కరినీ



అభినందించారు, ఈకార్యక్రనానికి ఎన్నిపనులున్న సమయం కేటాయించి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి కి జీడిమెట్ల,సూరారం పోలీస్ స్టేషన్ ల సర్కిల్ ఇన్స్పెక్టర్లకు , పోలీస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసారు, ఈకార్యక్రమం లో వివిధ పార్టీ ల నాయకులు, వివిధ రంగాల ప్రముఖులు ,శంకర్ ,సుందర్ రావ్,శ్యామ్, తారసింగ్, రమేష్, వీరేశం, శ్రీపాల్,శ్రీను, సందీప్, సాయి వర్మ,ఇదయ్, గణేష్ రెడ్డి, పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# క్రమశిక్షణకు మారుపేరు రామచందర్‌రావు

- టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు):**

క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు అని టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. రామచందర్‌రావు జన్మదినం సందర్భంగా సోమవారం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంప్, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమరయ్య మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన రామచందర్‌రావు అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మెల్సీగా సేవలందించారని గుర్తు చేశారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కార్యకర్తల్లో స్ఫూర్తి నింపుతున్నారని కొనియాడారు.క్రమశిక్షణతో పనిచేస్తే పార్టీలో తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందనడానికి రామచందర్‌రావు రాజకీయ ప్రస్థానం నిదర్శనమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసి రాబోయే గ్రేటర్ హైదరాబాద్, వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మీడియా ఇన్‌చార్జి సుభాష్‌రెడ్డి, భరత్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి- గోవధ నిరోధించాలి

**గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ పుల్లూరి రామారావు, చింతం శ్రీనివాస్**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 27**

గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని, గోవధను నిరోధించాలని తిమ్మాపూర్ మండల గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ బాధ్యులు పుల్లూరి రామారావు, చింతం శ్రీనివాస్ కోరారు.గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ పిలుపు మేరకు సోమవారం రోజున తిమ్మాపూర్ మండల శాఖ తరపున గో ఆరాధన ఉద్యమ విజ్ఞాపన పత్రాన్ని ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవును ఆరాధించడం, రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గో రక్షణ గో ఆరాధన, ప్రచార ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కార్యకర్తలు ఓదెలు యాదవ్, రామిడి మహేందర్ రెడ్డి, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి ,గడ్డం అరున్, బుర్ర శ్రీనివాస గౌడ్, మహేష్ ,చింతల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్నులో 5%రిబేట్.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**జమ్మికుంట ఏప్రిల్ 27 ప్రజాతీర్పు**



ఇంటి పన్ను వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వం 5% రిబేట్ ఏర్పాటు చేయగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లలో 5% రిబేట్ ఏర్పాటు చేయగా, మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, వ్యాపార వాణిజ్య వర్గాలు, ప్రజల సహాయ సహకారాలతో ఇప్పటి వరకు జమ్మికుంట మున్సిపాలిటీలో కోటి 42లక్షల రూపాయలు చెల్లించారని, రిబేట్ 5% సద్వినియోగం చేసుకొని వారు ఈ నెల చివరి వరకు ఇంటి పన్ను చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణీ, వార్డ్ ఆఫీసర్స్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**గోదావరిఖని, ఏప్రిల్ 27 ( ప్రజా తీర్పు):**

గోదావరిఖనిలోని జీఎం కార్యాలయం పక్కన అంబేద్కర్ విగ్రహ స్థలం వద్ద ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలనే డిమాండ్‌తో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 17వ రోజుకు చేరాయి. దీక్షల అనంతరం ఎమ్మార్పీఎస్, మందకొంరమ్మ కాలనీ ప్రతినిధి బృందం జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని గత 17 రోజులుగా మున్సిపల్ కార్యాలయం పక్కన రిలే దీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల వరంగల్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలిసి సమస్యను వివరించామని తెలిపారు. భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంద రవికుమార్, కన్నూరి ధర్మేందర్, మడిపల్లి దశరథం, కాశిపేట రాజయ్య, రెంటాల రాధా, కొండ్ర అరుణ, అంబాల అర్చన, కాజీపేట సదానందం, రాచర్ల రాజేశం, పుల్లూరు కొమురయ్య, అంబాల రాజ్‌కుమార్, ఈర్ల రవి, రామంచ సరోజన తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన సరఫరాపై అదనపు కలెక్టర్ సమీక్ష..

**పానిక్ కొనుగోళ్లు చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి**

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ మల్కాజిగిరి ) ఏప్రిల్ 27**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం ఇంధన సరఫరా పరిస్థితిపై ఆయిల్ కంపెనీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అమ్మకాలు రెట్టింపు.. తాత్కాలిక కొరత**

ఇటీవల పానిక్ కొనుగోళ్ల కారణంగా కొన్ని ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల వద్ద అమ్మకాలు రెట్టింపు కావడంతో తాత్కాలిక కొరత ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం సంస్థలు సరఫరాను పెంచినట్లు వెల్లడించారు.

**రాత్రి 12 గంటల వరకు డిపోలు పని**

డిపోలలో సరఫరా ప్రక్రియను వేగవంతం చేసేందుకు అర్ధరాత్రి 12 గంటల వరకు కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నేటి సాయంత్రానికి జిల్లాలోని 80 నుంచి 90 శాతం బంకులకు స్టాక్ చేరుతుందని, మిగతా బంకులకు రేపటి ఉదయానికి సరఫరా పూర్తవుతుందని అధికారులు వివరించారు.

**భయాందోళన అవసరం లేదు**

జిల్లాలో తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని, ప్రజలు అవసరానికి మించి కొనుగోళ్లు చేయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బంకుల వద్ద రద్దీ నియంత్రణ కోసం పోలీసుల సహకారం తీసుకుంటామని తెలిపారు.

**త్వరలో సాధారణ పరిస్థితి**

మరో ఒకటి రెండు రోజుల్లో పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా సహకరించాలని కోరారు.



# వెంకటాపూర్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**మంథని, ఏప్రిల్ 27 ( ప్రజాతీర్పు)**

మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామ ప్రజలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే ఆకట్టుకున్నాయి. అంగన్వాడి కేంద్రంలో ప్రీ-స్కూల్ విద్యను పూర్తిచేసుకున్న చిన్నారులకు గుర్తింపుగా కార్యక్రమం నిర్వహించి, వారికి ప్రోత్సాహం కల్పించారు. అలాగే, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు పౌష్టికాహారం అవసరంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన ఆహారం, పోషకాహార ప్రాముఖ్యత, తల్లి-శిశు ఆరోగ్యం కోసం పాటించాల్సిన సూచనలను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామ మహిళల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అమరావతి, ఆశా వర్కర్ లక్ష్మి, అంగన్వాడి హెల్పర్ మదునక్కతో పాటు గ్రామంలోని తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# హకీంపేట్ టీజీఎస్ఎస్ స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ విజయవంతం

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ జిల్లా) ఏప్రిల్ 27**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హకీంపేట్‌లోని టీజీఎస్ఎస్ స్పోర్ట్స్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర స్థాయి ఎంపికలు సోమవారం విజయవంతంగా నిర్వహించారు. తొలి రోజు నిర్వహించిన ఈ సెలెక్షన్స్‌లో జోన్-1 పరిధిలోని ఏడు జిల్లాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజు ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల నుంచి మొత్తం 106 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 54 మంది బాలికలు, 52 మంది బాలురు ఉన్నారు. ఎంపికల ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు హైట్, వెయిట్, స్టాండింగ్ వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ, మెడిసిన్ బాల్ త్రో, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల షటిల్ రన్, 100 మీటర్ల ఫ్లై స్టార్ట్, 800 మీటర్ల రన్నింగ్ వంటి శారీరక పరీక్షలు నిర్వహించారు. అదనంగా ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో మెడికల్ పరీక్షలు కూడా చేపట్టారు. మొత్తం సెలెక్షన్ ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నుంచి వచ్చిన కోచ్‌లు, డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్ ఓఎస్డీ టి. మమత ఆధ్వర్యంలో విద్యార్థుల స్క్రీనింగ్ చేపట్టారు. రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ఎంపికలు విద్యార్థులకు మంచి అవకాశమని అధికారులు పేర్కొన్నారు. పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు.

# ముధోల్ ప్రాజెక్టులో అంగన్వాడీ కేంద్రాల్లో అక్రమాలు

- వెంటనే పూర్తి స్థాయి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సీఐటీయూ డిమాండ్
- బొమ్మెనసురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి

**(కపిల్ ప్రజా తీర్పు భైంసా) ఏప్రిల్ 27**

ముధోల్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో తీవ్ర అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి, సిడిపిఓ ప్రాజెక్టులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ ను కొంత మంది తనకు అనుకూలంగా మధ్యవర్తులను నియమించుకొని అంగన్వాడీ ఉపాధ్యాయినులపై ఆర్థిక భారం మోపుతున్నట్ల ఆరోపణలు వెలువడుతున్నాయి.అంగన్వాడీ ఉపాధ్యాయినులు సెలవు తీసుకోవాలంటే, ఆ రోజు వేతనాన్ని



మధ్యవర్తుల ద్వారా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలా చెల్లించిన వారికి మాత్రమే హాజరు నమోదు చేసి సెలవులు మంజూరు చేస్తున్నట్లు తెలుస్తోంది. లేని పక్షంలో వేతనాల్లో కోతలు విధించడం, తరచూ తనిఖీలు చేయడం, చిన్న కారణాలకే మెమోలు ఇవ్వడం ద్వారా వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఫోన్‌పే,గూగుల్ పే వంటి డిజిటల్ మార్గాల ద్వారా వసూళ్లు జరుగుతున్నట్లు సమాచారం.ఇటీవల అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన కూరగాయలు, ఇతర సరుకుల బిల్లుల పేరుతో ఉపాధ్యాయినుల నుంచి రూ.750 నుండి రూ.1000 వరకు, ఆయాల నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. సంక్రాంతి, దసరా వంటి పండగల పేరుతో పని దినాల్లోని వేతనాలను కూడా అక్రమంగా కాజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బి.లలిత అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ చిన్నారులకు సరఫరా చేయాల్సిన పోషకాహారంలో కూడా నాసిరకం సరుకులు, చిన్న గుడ్లు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.దీనిపై ప్రశ్నించిన, ఉపాధ్యాయినులను పర్యవేక్షణాధికారులు వేధిస్తున్నారని సమాచారం. చిన్నారుల సంక్షేమం కోసం పనిచేయాల్సిన అధికారులు ఈ విధంగా అవినీతి చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయము. డిమాండ్లు:ముధోల్, భైంసా ప్రాజెక్టుల్లో జరుగుతున్న అక్రమాలపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరపాలి బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి, అంగన్వాడీఉపాధ్యాయినులపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలి నాణ్యమైన పోషకాహారం సరఫరా జరిగేలా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలి ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బి సుజాత, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.లలిత కార్యదర్శి శైలజ ఉపాధ్యక్షులు రజియా, నాయకులు కవిత తదితరులు పాల్గొన్నారు,

# అశ్వారావుపేటలో ఘనంగా గులాబీ -పండగా

## తరలివచ్చిన.. పార్టీ శ్రేణులు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 27 (ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా పార్టీ జెండాలను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. అశ్వారావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ ఆధ్వర్యంలో ముందుగా రింగ్ రోడ్డులో గల తల్లి తెలంగాణ విగ్రహానికి, పూలదండలు వేసి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు కాసాని చంద్రమోహన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర సాధన క్రమంలో ఉద్యమ కాలంలో ఉన్న ఎన్నో సమస్యలను అధికార పార్టీగా ఒక్కొక్కటిగా పరిష్కారం చూపుతూ ప్రజల సమస్యలను గెలుచుకుందన్నారు. ఇక అశ్వారావుపేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ప్రజా సేవకురాలు కాసాని పద్మ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం అనే పదాలతో కొత్త భాష్యం చెబుతూ దేశానికి బీఆర్ఎస్ మార్గదర్శకంగా నిర్చిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టాలని ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వానికి బీఆర్ఎస్ పార్టీ దిక్సూచి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ గలమెత్తి ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు . ఇంకా ఆమె మాట్లాడుతూ..కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా కంటికి రెప్పల కాపాడుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలకి మాట ఇస్తున్నానని కాసాని పద్మ తెలిపారు. ఈ ఒక్క మాటతో కార్యకర్తల నుంచి జై పద్మక్క జై జై కెసిఆర్ అంటూ నినాదాలు పెద్ద ఎత్తున వినిపించాయి. ఈ కార్యక్రమంలో జుజ్జురపు శ్రీరామ్మూర్తి, కౌన్సిలర్ భూక్య ఉదయ జ్యోతి, సీనియర్ నాయకురాలు ఓగ్గిలా పూజా,మోటూరి మోహన్, జుజ్జూరి వెంకన్న బాబు, తూంపాటి రమేష్, సాధు జొస్నాబాయి, చిన్నంశెట్టి ప్రకాష్, భూక్య ప్రసాదు, అఖిల్ నాయుడు, మహమ్మద్ కాసిం బాయ్, శెట్టిపల్లి రఘురాం మందపాటి మోహన్ రెడ్డి, ఎండి అసిఫ్, నందికోలా వెంకన్న బాబు,ఆరెపల్లి గోవిందు, గోలపల్లి నాగ ధర్మరాజు,నీలం నారాయణ, సోమని రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు



## బోడుప్పల్ లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో
- 25వ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**బోడుప్పల్, ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు)**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంద సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి హాజరయ్యారు.ముందుగా తెలంగాణ తల్లి,అమరవీరులను స్మరించుకొని అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అపారమైన త్యాగాలు, పోరాట స్పూర్తి, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, అభివృద్ధి దిశగా పార్టీ తీసుకున్న నిర్ణయాలను విశదీకరించారు. అలాగే, కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ ఆలోచనలను, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ లక్ష్మీ రవి గౌడ్,జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ, యూత్ నాయకులు బాదారం శ్రీధర్, మాజీ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా చెల్పూరి రాము ఎన్నిక.

**జమ్మికుంట ఏప్రిల్ 27 ప్రజాతీర్పు**



తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 23 నుండి 25 వరకు కొత్తగూడెంలో రాష్ట్ర మూడో మహాసభలు జరిగినాయి ఈ మహాసభల్లో రాబోయే మూడు సంవత్సరాలకు నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ రైతుల పక్షాన పోరాడినటువంటి జమ్మికుంట మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన చెల్పూరి రాము. ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని. సోమవారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ,ఈ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రాబోయే రోజుల్లో రైతాంగ సమస్యలపై నిరంతర కార్యక్రమాలు పోరాటాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్ణ వెంకటరెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నాపై నమ్మకంతో రాబోయే రోజుల్లో యువ రైతు నాయకుడిగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల నిరంతరం అధ్యయనం చేసి పరిష్కార దిశగా ఆందోళన పోరాటాలు చేస్తానని అన్నారు.



## యంనంపేట్ దేవస్థానంలో నూతన కమిటీ సభ్యుల ఘన ప్రమాణ స్వీకారం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 27**

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం వార్డు పరిధిలోని యంనంపేట్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ గోదా దేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన దేవాలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు కర్రే రాజేష్, టీం రేవంత్ సభ్యులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హాజరై నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ ధర్మా దాయ శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటీని నియమించడం సంతోషకరమని నిర్వాహకులు తెలిపారు. దేవాలయ కమిటీ చైర్ పర్సన్ గా నర్రి మంజుల శ్రీశైలం బాధ్యతలు స్వీకరించగా, డైరెక్టర్లుగా నల్లరాళ్ల శ్రీలత రెడ్డి, పోలగోని లక్ష్మణ్, పోలగోని మమత, పత్తేపు శ్రీహరి, మీసాల సుభాష్, నక్క భాస్కర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నర్రి మంజుల శ్రీశైలం మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తు, దేవుడి సేవలో ఎల్లప్పుడూ ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు సహదేవ్, ఇటికాల కృష్ణారెడ్డి, బద్దం నరసింహారెడ్డి, నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు, మాజీ దేవాలయ చైర్మన్ పొలగోని రాజేష్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు సురేష్ నాయక్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, మాజీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.



## ప్రభుత్వం గోవధ నిషేధ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

### గోమాతకు ప్రత్యేక గౌరవం దక్కాలి : అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట) ఏప్రిల్ 27**

గోఆరాధన దినోత్సవం పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాల్లో వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మండల రెవెన్యూ అధికారి (తహశీల్దార్) రాచకట్ల సురేష్ కు సంతకాల సేకరణ తో మరియు పలు డిమాండ్ల తో కూడిన ఇందులో ప్రముఖంగా గోవధనునిషేధించడం, కఠినంగా అమలు చేయడం,ప్రతి జిల్లా కేంద్రంలో ,మరియు గ్రామ గ్రామాన గోశాలల ఏర్పాటు చేయడం,గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడంగోమూత్రం,గోమయం ల లో ఉన్న ఔషద గుణాలు శాస్త్రీయంగా నిరూపితమయినందున రీసెర్చ్ సంస్థలను ఏర్పాటు చేసి విస్తృతం చేయడం,గోశాలలకు మరియు పశుగ్రాసం కొరకు ప్రభుత్వం భూమిని కేటాయించడం,పంచగవ్వ ఉత్పాదనల కోసం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చెయడం ,దేశీ గోరక్షణకు చర్యలు తీసుకొని ఇంటింటికి గోవు ను అందించేలా చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న బోజనములో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాలు, నెయ్యి అందించాలని పలు కీలక అంశాలతో కూడిన డిమాండ్లను పొందుపరుస్తూ ప్రాతినిథ్యం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి,ఇల్లంతకుంట సర్పంచ్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు మామిడి రాజు,మాజీ సర్పంచ్ ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి కూనబోయిన బాలరాజు, ట్రస్ట్ సభ్యులు నారెడ్డి కిషోర్ రెడ్డి,నారెడ్డి మహేందర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి,కీసరి కనుకయ్య,పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, అనిల్,సుధాకర్ రెడ్డి, ఎర్రోజు గోపాల్చారి, బాలనాగచారి, బాబు,ప్రభాకర్, గోసేవకులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

**హుస్నాబాద్, ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు)**

చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాల్లో పది రోజుల నుండి కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు కొబ్బరికాయలు కొట్టి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తు ఫోటోలకే పరిమితం అయ్యారు కానీ కొనుగోళ్లు చేయడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ ఎద్దేవా చేశారు.సోమవారం చిగురుమామిడి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎం రమేష్ కు వరి ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పోలోజ్ సంతోష్ మాట్లాడుతూ ఎర్రటి ఎండలో రైతులు వడ్లను ఆర పెడుతు ఇబ్బంది పడుతున్నారని,రానున్న మూడు నాలుగు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు పంట నష్టపోయే అవకాశం ఉందన్నారు.ఈ కొనుగోల్ల ఆలస్యానికి కారణం ఏమిటని ఐకెపి కేంద్రాల నిర్వాహకులను అడగగా ధాన్యం తరలించే ట్రాక్టర్ లకు జీపీఎస్ అమర్చి ఆన్లైన్ చేస్తేనే అలాట్ మెంట్ వస్తుందని చెబుతున్నారని అన్నారు.విషయంపై అధికారులకే స్పష్టమైన అవగాహన లేదు కాబట్టి స్థానిక ఎంఎల్ఎ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించే చర్యలు తీసుకోవాలన్నారు.లేదంటే రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో ఆందోళనలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, గునుకులపల్లె సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బుద్ధర్తి మహేందర్,పడాల శ్రీనివాస్,సాగర్,తుల్లైల వెంకటేష్,గొల్లపల్లి సదాచారి,ధొంత కరుణాకర్,సంధవేని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## టేకులపల్లిలో బిఆర్ఎస్ పార్టీ 26వ వార్షికోత్సవ జెండా ఆవిష్కరణ

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజాతీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 27**

టేకులపల్లి :బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ స్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయటంలో విఫలమయిందని అమలుకాలేదని రాష్ట్ర వాప్తంగా ప్రజా సమస్య లమీద బి ఆర్ స్ శ్రేణులు గల మెత్తలని బి ఆర్ స్ పార్టీ అంటే తెలంగాణకు ఒక దిక్షుచి అని బి ఆర్ స్ పార్టీ అధినేత కెసిర్అనేకపోరాటాలఉద్యమ ఫలితమేతెలంగాణసాధనపార్టీచేసినఅనేకజనాకర్షణపథకాలుఅమలుచేసారనిఅవిప్రజలగుండెల్లో చిరస్తాయిగా నిలుస్తాయని అన్నారు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ జిల్లా నాయకులు భూక్య దల్ సింగ్ నాయక్ ఉద్యమకారులు తేజావత్తు రవి కుమ్మరి కిరణ్ కుమార్ భూక్యా లాలు నాయక్ మహిళా మండల అధ్యక్షురాలు ఆమడ రేణుక నాగభూషణం యూత్ వంశీ నాయక్ మాజీ కోఆప్షన్ సభ్యులు మూలాన సాహెబ్ టేకులపల్లి ఉపసర్పంచి అనంతల వసంత మాజీ ఎంపీటీసీ అప్పారావు జిల్లా నాయకులు బానోతు రామ పాల్గొన్నారు.



## ఖానాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్‌ను సన్మానించిన అంగన్వాడీ టీచర్లు..

**ఖానాపూర్, ఏప్రిల్ 27 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ నూతన వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్ అంగన్వాడీ టీచర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షోయబ్ హుస్సేన్ , తనను సన్మానించిన అంగన్వాడీ టీచర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారుల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారి సేవాభావం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఆయన, అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటివని అన్నారు. వాటి అభివృద్ధికి మున్సిపాలిటీ తరుపున ప్రత్యేక కృషి చేస్తానని మహిళల సంక్షేమం, పిల్లల ఆరోగ్యం మరియు విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, మున్సిపాలిటీ తరఫున అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటూ, అందరి సహకారంతో ఖానాపూర్ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం - 65 అర్జీలు నమోదు

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్.27**



రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన 21,ఇతర శాఖలకు చెందిన 44 దరఖాస్తులు అందగా,మొత్తం 65 ఫిర్యాదులు నమోదు అయ్యాయి.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన--2027 ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. se.census.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని,ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు సర్వే నిర్వహణలో భాగంగా ఇంటికి వచ్చే సిబ్బందికి ఆ వివరాలను తెలియజేయాలని తెలిపారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020